ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

మంగళవారం 01, జులై 2025 16 పేజీలు



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

9వ పేజీలో...

# ఆయిల్ పాంలో మరో.. భారీ అక్రమం?

## రాష్ట్ర విభజన దశలో అదనపు సీడ్‌లింగ్స్ ఎక్కడివి

2018 దాకా తెలంగాణాలో దిగుమతులే లేవుకదా

మరి ఆ 6వేల ఎకరాల విస్తరణ ఎలా జరిగింది

మ్యాజిక్ చేసి మొక్కల్ని సృష్టించారా

ఓ విశ్రాంత ఉద్యోగి కంగారుకి ఇదే కారణమా

సమగ్ర విచారణ జరిగితే జైలుకేనా

ఓఎస్‌డి కి ఎంఎల్‌ఎ 'ఆది" ఫోన్

ఆఫ్‌టైప్ సర్వే ముమ్మరం చేయాలని ఆదేశం

అశ్వారావుపేటప్రభాతవార్త : తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో ఓ భారీ అక్రమం చాలా ఆలస్యంగా బయటపడింది. ఉమ్మడి ఎపి ని రెండుగా విభజించిన క్రమంలో 30.04.2013 నుంచి 04.04.2019 తేదీల మధ్యన మన భూభాగంలో దాదాపు 6వేల ఎకరాల విస్తీర్ణంలో నాటబడిన ఆయిల్‌పాం తోటలకు విత్తనాలు ఎలా వచ్చాయనేది ఇప్పుడు అర్థంకావడం లేదు. ఈ విస్తీర్ణం మొత్తం 1287మందికి సంబంధించింది. ఇందులోనే మహబూబ్‌నగర్,నారాయణ్‌పేట్,గద్వాల్, ప్రాంతాల్లోని పైలెట్ ప్రాజెక్టులూ ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతీ 200 గింజలకుగానూ కేవలం 143 పామాయిల్ మొక్కలు మాత్రమే రైతుతోటల్లో నాటడానికి అక్కరకు వస్తాయి. ఇదీ సీడ్‌లింగ్ బతికి బట్టకట్టేందుకు అమలుకాబడుతున్న సాంకేతిక నిష్పత్తి. ఈ ప్రస్తావనని ఇక్కడ ఎందుకు తెస్తున్నామో ఈ క్రింది సమాచారాన్ని గమనిస్తే అవగతమవుతుంది.

16 లో..



జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వానలు

అత్యధికంగా సత్తుపల్లిలో 43.6 మిల్లీమీటర్ల వర్షం

సగటు వర్షపాతం 31.6 మిల్లీమీటర్లు

9వ పేజీలో...

# ఆశల జల్లులు...

ఖమ్మం, ప్రభాతవార్త

వర్షాల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న రైతన్నలకు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న ఒక మోస్తరు వర్షాలు సంతోషాన్ని కలిగిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ఆదివారం కురిసిన వర్షాలు తో 663.4 మిల్లీమీటర్ల గా వర్షపాతం నమోదయింది. జిల్లా సగటు వర్షపాతం 31.6 మిల్లీమీటర్లుగా నమోదయింది. జిల్లా వ్యాప్తంగా రైతులు ఇప్పటికే వేసిన పత్తి పంటలు ఈ జల్లులతో ప్రాణం పోసుకుంటున్నాయి ఇంకా అనేక ప్రాంతాల్లో విత్తనాలు

ఎస్సై రాణా ప్రతాప్ భార్య పురుగుల మందు తాగి

# ఆత్మహత్య



8వ పేజీలో...

-వరకట్న వేధింపులే కారణమని మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ

-ఉద్రిక్తతగా మారిన పరిస్థితి .. అదుపు చేసిన పోలీసులు

-పకడ్బందీగా విచారణ జరిపి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

# నకిలీ కేటుగాళ్లపై కేసు నమోదు

**పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు**

**చింతకాని ప్రభాతవార్త జూన్ 30**
మెడికల్ షాపులను టార్గెట్ చేసుకుని వసూలుకు పాల్పడుతున్న నకిలీ కేటుగాళ్ల ముఠా గుట్టు రట్టయినా సంఘటన మండలంలో చోటుచేసుకుంది బాధితులు పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండల కేంద్రమైన చింతకానిలో గత 17 సంవత్సరాలుగా శ్రీ విజయ సాయి మెడికల్ షాపు నడుస్తుంది ఈ క్రమంలో ఈ నెల 28వ తేదిన మధ్యాహ్నం రెండు గంటల 18 నిమిషాల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు మా షాప్ దగ్గరికి రావడం జరిగిందన్నారు వారు రాగానే మేము వరంగల్ మెడికల్ టాస్క్ ఫోర్స్ అధికారులమాని చెప్పరాని షాపు యజమాని లైసెన్స్ బిల్ బుక్స్ చూపించమని అడిగితే చూపించిన గాని షాపు శుభ్రంగా లేదని షాపులో నకిలీ మందులు అమ్ముతున్నారని మమ్మల్ని బెదిరించి మా దగ్గర నుంచి 10000 డిమాండ్ చేయగా మా దగ్గర డబ్బులు లేక ..3,000 ఇచ్చి బ్రతిమలాడుకోవడం జరిగిందన్నారు అంతేకాకుండా మా పక్కనున్న శ్రీ శ్రీనివాస మెడికల్ షాప్ నందు కూడా 50,000 డిమాండ్ చేస్తే వారు కూడా 10,000 ఇవ్వటం జరిగిందని మొత్తంగా 13000 రూపాయలు తీసుకొని ఆ ముఠా చింతకాని లో ఒ భోజనం హోటల్లో భోజనం చేసి వెళ్ళిపోవటం జరిగిందన్నారు ఇట్టి విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారువిచారణ చేసి ముగ్గురు నకిలీ టాస్క్ ఫోర్స్ కేటుగాళ్లను అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు

# బండారి సైమన్ పదవి విరమణ సన్మానంలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నేతలు



**రుద్రంపూర్, జూన్ 30 – ప్రభాతవార్త:**
పీవీకే 5మైన్ లో కాన్వేయర్ ఆపరేటర్ గా గత 40సంవత్సరాలు గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఐ ఎన్ టీ యు సి బ్రాంచ్ సెక్రటరీ బండారి సైమన్ ను వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టీ యు సి నాయకులు కార్యకర్తలు శాల్వలు, పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ హాజరైనారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న సైమన్ గురించి వక్తలు మాట్లాడుతూ సైమన్ గారు తన 40యేండ్ల సర్వీస్ లో ఎంతో క్రమ శిక్షణతో, నిబద్ధతతో ఎలాంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహించడం జరిగినది. వారిని మిగతా కార్మికులు ఆదర్శనంగా తీసుకోవాలని వక్తలు కొనియాడినారు. ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నవారు. ఐ ఎన్ టీ యు సి రీజనల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, రామ్మోహన్ రావు, శ్రీనివాస్, రామారావు, మెంగన్ అశోక్, నవీన్, కుమ్ము సాంబయ్య, వల్లలా సాంబమూర్తి, సీతారాం, వీరన్న, పై శంకర్, బిక్షపతి, వెంకటస్వామి, శ్రీరామ్, విజయ్, తారాచంద్, తదితరులు పాల్గొన్నారు.


# జెవిఆర్ఓసి బాయి బాట పట్టిన రజాక్



**రుద్రంపూర్, జూన్ 30 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవీయర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు గారి ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకొని , వాటి గురించి ప్రాజెక్ట్ అధికారి ప్రహ్లాద్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. రాజేశ్వరరావులను కలిసి సమస్యల గురించి చర్చించినారు. తక్కువగా ఉన్న వివిధ డెసిగ్నేషన్ల మ్యాన్ పవర్ గురించి ప్రహ్లాద్‌తో చర్చించినారు. డంపర్ స్పేర్ పార్ట్స్ తెప్పించి డంపర్స్ రిపేర్ చేయించాలని అలానే కొత్త డంపర్స్ వచ్చేలా చూడాలని కోరినారు.



అదేవిధంగా వర్షాకాలం దృష్ట్యా ఉద్యోగస్తులకు రైన్ కోట్లు ఇవ్వాలని, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రహ్లాద్ గారితో మరియు రాజేశ్వర్ రావుతో చర్చించినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్, సీతారామరాజు , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , పొట్టి కిరణ్ , కలవల శ్రీనివాస్ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ ,యాకూబ్ నజీర్ హమీద్ శ్రీనివాస్ అఫ్రోజ్ రాంబాబు బుల్లెట్ సురేష్ ఇక్బాల్ ఇతర ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.




## ఘనంగా ఉదాదేవి పాసి జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం టౌన్, జూన్ 30 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర పాసి కుల సంఘం ఆధ్వర్యంలో ఉదాదేవి పాసి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ... ఉదాదేవి పాసి స్వాతంత్ర్య సమరయోధురాలని, ఆమె 1857 భారత తిరుగుబాటులో బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలని, బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా భారత సైనికులు తరపున యుద్ధంలో కూడా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా పాసికులంలోని వితంతు మహిళలకు చీరెలు అందించారు. ఈ కార్యక్రమంలో అభయదీప్ పాసి, హరిప్రసాద్, రమాదేవి పాసి, సోని పాసి, కుసుమా పాసి, వినోద్ పాసి, నర్సింగ్ పాసి పాల్గొన్నారు.

## కూరగాయలు, శాశ్వత పందిరి కోసం రైతులు ధరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**




జిల్లాలోని అన్ని మండలాల్లోని కూరగాయలు సాగు చేసే రైతులు శాశ్వత పందిర్లు కోసం ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి జంగా కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కూరగాయల సాగు చేసే రైతులు శాశ్వత పరందిర్లు కోసం ధరఖాస్తు చేసుకోవాలని, శాశ్వత పందిరి ఏర్పాటు చేసుకోవడం వల్ల కాయ నాణ్యత పెరుగుతుందని, వర్షాకాలంలో అధిక వర్షాల వల్ల కాయలు పాడవకుండా ఉంటాయని, కాయ కోత సులభంగా ఉంటుందని, శాశ్వత పందిరి ఒకేసారి వేసుకుంటే 12 నుంచి 15 సంవత్సరాలు వరకు దృఢంగా ఉంటుందని చెప్పారు. ఒక యూనిట్ 0.5 ఎకరాలకు సరిపోతుందని, ఒక యూనిట్‌కు రూ.లక్ష ఉంటుందని, 50 శాతం రాయితీతో ఒక యూనిట్‌కు రూ.50 వేలు చొప్పున 5 యూనిట్ల వరకు ఒక రైతుకు మంజూరు చేయబడుతుందని చెప్పారు.

## క్రీడాకారుడిని అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**



జిల్లాలోని కరకగూడెం మండలానికి చెందిన తోలెం శ్రీతేజ క్రీడాకారిణి ఈ నెల 24వ తేదీన ప్రయోగరాజ్ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన 23వ అండర్ 20 నేషనల్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ మీట్‌లో 4750 పాయింట్లు సాధించి హెప్టాత్లాన్ ఈవెంట్‌లో బంగారు పతకం సాధించింది. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన తోలెం శ్రీతేజ కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీవైఎస్ఓ పరంధామరెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్‌లు అభినందించారు.

# సిపిఐ నూతన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా ఉపేందర్ ఏకగ్రీవ ఎన్నిక

**నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి మండల సిపిఐ నూతన కార్యదర్శిగా నేలకొండపల్లి గ్రామం కు చెందిన మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా భైరవునిపల్లి గ్రామానికి మల్లెబోయిన ఉపేందర్, కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన మాల్లోతు అయోధ్య లు ముతాపురం గ్రామంలో జరిగిన సిపిఐ మండల 17వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఏడుగురు కార్యవర్గ సభ్యులు, 23 మంది కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాయకులు, ప్రజల సహకారంతో భారత కమ్యూనిస్ట్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రాబోయే కాలంలో మండలంలో సీపీఐ పార్టీని ఉన్నతమైన స్థానంలో నడిపించేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. పార్టీ నాయకులు, మండల కమిటీ సభ్యుల సహాయ సహకారంతో ముందుకు కొనసాగిస్తానని వెల్లడించారు. పార్టీ ప్రతిష్ట కోసం శ్రమిస్తామని ఆయన తెలిపారు.

# మండలంలో ఎంపీ, ఎమ్మెల్యేచే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**ములకలపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు సోమవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రూ.2.68 కోట్లతో మండలంలోని ఆయా పంచాయతీల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, అంగన్వాడీ



భవనాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ములకలపల్లి రైతువేదికలో క్రిష్టియన్ మైనార్టీ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను లబ్దిదారులకు అందించారు. అదేవిధంగా లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కులు పంపిణీ చేయడంతో పాటు నిరుపేద లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సైకో పాలన సాగుతోంది...

**- ఛలో పూసుగూడెం నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటు**

**- ములకలపల్లి పోలీసుస్టేషన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నినాదాలు**

**ములకలపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో సైకో పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రభుత్వ తీరు, పోలీసుల చర్యలపై మండిపడ్డారు. సోమవారం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు జిల్లా రైతాంగానికి సీతారామ సాగునీరు అందించాలని చేపట్టిన ఛలో పూసుగూడెం నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమాన్ని చేయనీయకుండా ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు చేసినా రైతాంగానికి న్యాయం జరగకుండా చేయలేరని, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా రైతాంగానికి సీతారామ నీళ్ల ఇచ్చేలా పోరాటం చేస్తామన్నారు. సీతారామ పనులు 70శాతం బీఆర్ఎస్ హయాంలోనే పూర్తిచేశామని, మిగిలిన పనులు కూడా పూర్తిచేయడం కాంగ్రెస్కు చేతకాలేదా అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి దోచుకునే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ముగ్గురు మంత్రులున్న భద్రాద్రి జిల్లాకు అన్యాయం జరుగుతుందన్నారు. రైతుల తరపున మాట్లాడితే అక్రమ అరెస్టులు చేయడం మీ ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటే కాంగ్రెస్ పాలనలో పొలాలు ఎండిపోతున్నాయని, అరెస్టులకు భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదని, ప్రజల తరఫున నిలబడే పార్టీ బీఆర్ఎస్ అని గంటాపథంగా చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లాకు ప్రాతినిధ్యం వహించే ముగ్గురు మంత్రులు రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, బత్తుల అంజి, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి చేస్తే ఫ్లవుడ్ ఆఫ్ కోసం దరఖాస్తు చేయాలి

**- మండల వ్యవసాయ అధికారి**

**కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త :**



గత సంవత్సరం సాగు భూమిలోసుబాబులు జామాయిల్ పంట వేసి ఉండి ఈ సంవత్సరం అదే పంటను తొలగిస్తే రైతులు కచ్చితంగా ఏ ఈ ఓ వద్ద ఫ్లాడ్ ఆఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం మాట్లాడుతూ సాగు భూములో జమాయిల్ సుబాబు తొలగించిన ఎడల దరఖాస్తు చేసుకోకపోతే అదే పంట కొనసాగుతున్నట్లు చూపిస్తుందన్నారు రైతులుపంట అమ్ముకునే పరిస్థితిలో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. మండలంలో ఎవరన్నా ఇలాంటి రైతులు ఉంటే ఏఈఓ ను సంప్రదించ సంప్రదించి మార్పులు చేర్పులు చేయించుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే డీలర్లు నడుచుకోవాలని లేకపోతే షాపులో లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ సీజన్ ఆరంభం అయినందున రైతులు నకిలీ విత్తనాలు కొని పంట నష్టం తెచ్చుకోవద్దని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే ఉపయోగించి, వారి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని అన్నారు. మార్కెట్లో పలు రకాల విత్తనాల కంపెనీలు అందుబాటులో ఉన్నప్పటికీ, లైసెన్స్ కలిగిన షాపులలో మాత్రమే విత్తనాలు కొనాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రీసైకిల్డ్ సీడ్స్ వాడడం వల్ల, లేబుల్ లేనటువంటి సీడ్స్ వాడడం వల్ల పంట నష్టం వాటిల్లే అవకాశం ఉంది కావున నాణ్యమైనటువంటి, లైసెన్స్ కలిగిన, సర్టిఫైడ్ కంపెనీలు అందించేటువంటి విత్తనాలు మాత్రమే ఉపయోగించాలని అన్నారు. మీ పరిసరాల ప్రాంతాలలో ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా, నిలువచేసినా, రసీదులు ఇవ్వకుండా అమ్మిన అలాంటి విత్తనాల షాపు యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా షాప్ లేకుండా విత్తనాలు అమ్మినా, రెసికిల్డ్ సీడ్స్ బ్లాక్ లో అమ్మినా, ఇతర రాష్ట్రాల నుంచి కానీ, జిల్లాల నుంచి కానీ నకిలీ విత్తనాలను అందించినా అధికారులకు సమాచారం అందివ్వాలని కోరారు.

# వైరా ఐఎంఎల్ డిపో ఇంచార్జి మేనేజర్‌గా రమేష్

**వైరా, జూన్30, ప్రభాతవార్త:**

వైరా ఐఎంఎల్ డిపో ఇంచార్జి మేనేజర్‌గా రమేష్‌ను నియమించారు. గత రెండు రోజుల క్రితం తెలంగాణ బేవరేజేషన్ ఎండి.హరికిరణ్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు సంవత్సరాలుగా ఈ డిపో ఇంచార్జి మేనేజర్‌గా పనిచేస్తున్న నారాయణరావు సోమవారంతో పదవీవిరమణ పొందారు. ఆయన స్థానంలో హన్మకొండ వన్ ఐఎంఎల్ డిపోలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న రమేష్‌ను వైరాకు బదిలీ చేశారు. 2016 నుంచి 2018 వరకు రమేష్ వైరా ఐఎంఎల్ డిపోలో ఏవోగా విధులు నిర్వహించారు. 2015 నుంచి ఇప్పటివరకు అనేక హోదాల్లో వైరా డిపోలో పనిచేసిన నారాయణరావు సమర్థవంతంగా తన విధులు నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి..

**వైరా జూన్ 30 ప్రభాతవార్త:**




బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందిన సంఘటన వైరా బస్టాండ్ సమీపంలో జరిగింది. భద్రాచలం సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన వ్యక్తి సత్యనారాయణ ఖమ్మం నుంచి భద్రాచలం ప్రయాణిస్తుండగా వైరా మార్గమధ్యంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో బస్సు స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొని వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చి108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లుగా నిర్ధారించిన వైద్యులు. బస్సులో ఉన్న ప్రయాణికులు ఎంత ప్రయత్నించగానీ ప్రాణాన్ని కాపాడలేకపోయాం అని బాధపడ్డారు.

## దారుణం చేసిన నేరస్తులకు కోర్టు శిక్ష

**- త్రివేణి ఆత్మహత్య కేసులో ఇద్దరికి 2 సంవత్సరాల జైలు శిక్ష**


**కొత్తగూడెం క్రైం, జూన్ 30 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం జిల్లా కోర్టులో న్యాయమూర్తి కర్నాటి కావిత నేతృత్వంలో సోమవారం వెలువడిన తీర్పులో కేసు నంబర్ సీఆర్. నంబర్ 328/2014, సెక్షన్ 498ఏ, 306 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ ప్రకారం నమోదైన కేసులో ఇద్దరు నిందితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 1000/ జరిమానా విధించారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. సుజాతనగర్ మండలంగరిబ్‌పేటకు చెందిన చెన్ను త్రివేణి ఇంటికి వచ్చిన నిందితులు ఎల్లబోయిన రామకృష్ణ, జాల శ్రీశైలం ఆమెతో పరిచయం పెంచుకొని మాయమాటలతో కూసుమంచి మండలంలోని నాయకనగూడెం గ్రామానికి తీసుకువెళ్లారు. త్రివేణి అప్పటికే వివాహిత అయినప్పటికీ, ఆమెను మభ్యపెట్టి తిరిగి మరోసారి పెళ్లి చేసుకుంటామని నమ్మించారు. అక్కడ కొన్ని రోజులు తిప్పి, తిరిగి ఖమ్మం బస్టాండ్‌లో వదిలేశారు. ఇటు, త్రివేణి తల్లిదండ్రులు, భర్త మళ్లీ ఒప్పుకోడు, తీవ్రంగా దండిస్తాడని భావించిన త్రివేణి, ఆవేదనలో అక్టోబర్ 24, 2014న అశ్వాపురంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తీవ్ర కాలిన గాయాలతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై త్రివేణి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదై నేడు కోర్టు తీర్పు వెలువడింది. సాక్షుల విచారణ అనంతరం జడ్జి సదరు నిందితులకు జైలు శిక్ష విదించారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పురుషోత్తం ఎన్నిక పట్ల హర్షం

**ములకలపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**

తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పురుషోత్తం ఎన్నిక కావడం పట్ల మండల మున్నూరు కాపు సంఘం సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల సంఘం అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేసేలా రాష్ట్ర అధ్యక్షుడు ముందుండి బాధ్యతగా విధులు నిర్వహించాలని, ఆయన అడుగుజాడల్లో మున్నూరు కాపులు మరింతగా ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు పుష్పాల చందర్రావు, శ్రీరామ నాగేశ్వరరావు, మిర్యాల శ్రీనివాసరావు, పుష్పాల హనుమంతరావు, శేషగిరిలు పాల్గొన్నారు.



# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, నేత్రశస్త్ర చికిత్స వైద్యశిభిరం దిగ్విజయం

**-స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం**
**-ఐటిడిఏ పీవో రాహుల్**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మారుమూల గిరిజన ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ మరియు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరం విజయవంతంఅయ్యాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి వార్ల అధ్వర్యంలో యంఎన్ కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి బృందం,పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందం వార్ల సహకారంతో సోమవారం దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు నందు గల పీహెచ్‌సీలో క్యాంపును నిర్వహించారు. ముందుగా ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.రాహుల్ మాట్లాడుతూ ... భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, అదే విధంగా గర్భకోశ వ్యాధులు, రొమ్ముల్లో గడ్డలతో మహిళలు బాధపడుతున్నారని ఇటువంటి పేద ప్రజల, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం సంరక్షించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరములు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు. అలాగే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరము నిర్వహించుటకు యంయన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం మారుమూల ప్రాంతాలకు వారి బృందాలను పంపించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం తెలంగాణ ఫారెస్టు డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఈ శిబిరం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ మండల కాంగ్రెస్ ప్రతినిధులు వినీల్, స్వామిల ద్వారా సందేశాన్ని పంపించారని నిర్వహకులు తెలియజేశారు. పేద ప్రజలు, ఆదివాసీ గిరిజనులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారని, అనివార్య కారణాల వలన తాను శిబిరమునకు హాజరు కాలేక పోయానని పొదెం వీరయ్య తెలిపినట్లు వివరించారు. అదేవిధంగా రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్ సహాయ సహకారాలతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మారుతి నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని 190 మారుమూల గ్రామాలలో సైతం ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపారని అన్నారు. ఈ శిబిరములో 219 మందిని కంటి చూపు తక్కువగా ఉన్న వారిని పరీక్షించి, 142 మందిని కేటరాక్ట్ కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు, అలాగే మొత్తం 40 మందికి క్యాన్సర్ నిర్ధార పరీక్షలు నిర్వహించగా, 10గురికి క్యాన్సర్ నిర్ధారణకు ప్రాథమికంగాపరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 12 మందికి అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డా. చైతన్య, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, డా.కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న యాదవ్, వి.కామేశ్వరరావు, యం. సిద్ధారెడ్డి, డా.యుగంధర్, బానోత్ రాము, యంఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధి ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి ప్రతినిధి మధు, క్యాన్సర్ నిపుణులు డా.పి.ప్రజ్ఞా, డా. యం. మధు మోహన్ రెడ్డి, ఆప్తాల్మిక్ వైద్యులు జి.సంజీవరావు. బాలకృష్ణ, ఆర్. కృష్ణవేణి, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




## భద్రాద్రి దేవస్థానంలో ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఉద్యోగులు

**-సన్మానించిన దేవస్థాన యంత్రాంగం**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ముందుగా దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు గావించారు. దర్శనానంతరం దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఉద్యోగ విరమణ పొందిన వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో భద్రమ్మ, జానకమ్మ, కళావతి, పీవీఎన్‌వీ ప్రసాద్‌లు ఉండగా, సన్మానించారు. సహాయ కార్యనిర్వహణాధికారులు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, ఈవో సీసీ శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షకులు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబా, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

**సారపాక, జులై 1, ప్రభాతవార్త:**



మండలంలోని సారపాక సెయింట్ థెరిస్సా ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్ ఎస్జీటీ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బి.ఫణికుమార్ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో ఫణికుమార్ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రావు, మండల అధ్యక్షులు శంకర్, బాధ్యులు మోహన్, ఈశ్వర్, రామారావు, మోహన్, సైదులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడికి ఘనసన్మానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఎంపీపీఎస్ కొర్రాజులగుట్ట ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్.విజయరాజు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు విజయరాజును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... ఎస్.విజయరాజు ప్రధానోపాద్యాయుడిగా విద్యార్థులకు చక్కని సేవలందించారని, అదేవిధంగా పీఆర్టీయూ రాష్ట్ర నేతగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేయారని కొనియాడారు. తన శేష జీవితాన్ని ఆహ్లాదంగా సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధనుకొండ శ్రీనివాస్, భద్రాచలం మండల అధ్యక్షుడు బీ.కృష్ణ, పటేల్, మండలంలోని పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన రోటరీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



2025 నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని యల్లంకి సరస్వతి స్ఫూర్తికు సోమవారం రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రూ.55,000ల ఆర్థిక సహాయంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఫస్ట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గుప్తా, ప్రోగ్రాం చైర్మన్‌గా వ్యవహరించగా.. అధ్యక్షులు దారా బాలాజీ రావు, కార్యదర్శి విద్యా సాగర్, పాస్ట్ ప్రెసిడెంట్లు వీరయ్యబాబు, యశోద రామచందర్రావు ,మహమ్మద్ రఫీ ప్రెసిడెంట్ నామని షేక్ అజీమ్‌తో పాటు సభ్యులు సానికొమ్ము శంకర్ రెడ్డి, కొత్త రామకృష్ణ , సీనియర్ సభ్యులు బందు నరసింహా రావు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురువు శ్రీనివాస్‌లు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు యల్లంకి రవికుమార్, లక్ష్మిలావణ్య, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సింగ్ పోస్టులను భర్తీ చేయాలి



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి.సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సమస్యలపై ఐద్వా బృందం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఇంకా 23 మంది వైద్యులు 40 మంది నర్సింగ్ స్టాఫ్ అవసరం ఉందని, 200 పడకల ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్స్ కేవలం 40 మంది ఉన్నారని మరో 40 మంది అవసరం ఉందని తక్షణమే శానిటేషన్ వర్కర్స్‌ని నియమించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వైద్య సేవలో రోగులకు కావలసిన మెడిసిన్స్ అందుబాటులో లేవని ప్రధానంగా షుగర్ పేషెంట్స్ కు ఇన్సులిన్, థైరాయిడ్ పేషెంట్లకు మెడిసిన్స్ కొరత తీవ్రంగా ఉందని వెంటనే వాటిని తెప్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. డెలివరీ వార్డులో ఆపరేషన్ చేసిన డెలివరీ పేషెంట్ వద్ద పిల్లలకు ప్రత్యేక ఊయల గాని బెడ్ గాని లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలో వచ్చిన సమస్యలపై సూపరిండెండెంట్ డాక్టర్ రామకృష్ణను వివరణ కోరగా వైద్యులు కొరత ఉందని పేర్కొన్నారని తెలిపారు. ఏరియా హాస్పిటల్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆమె తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, పట్టణ ఆఫీస్ బ్యారేర్స్ సుబ్బలక్ష్మి, సక్కుబాయి, నాగలక్ష్మి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

**-వ్యవసాయ విస్తరణాధికారి ఎండి అఫ్రిద్**

**చర్ల, జూన్ 30 (ప్రభాతవార్త) :**
విద్యార్దులు తమకు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకొని ఉన్నత స్ధితికి చేరుకోవాలని మండల వ్యవసాయ అదికారి మహ్మద్ అఫ్రిద్ అన్నారు. తన స్నేహితులు ఇరసవడ్ల సతీష్, బేతా ప్రతాప్, గుర్రం కిరణ్ ల జన్మదినం సందర్భంగా సోమవారం చర్ల లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యానిలయంకు 25 కేజీల బియ్యం, భోజనం, స్వీట్స్ అందచేసారు. ఈ సందర్భంగా ఏఈవో అఫ్రిద్ విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. మారుమూల గ్రామాలలో పుట్టి పెరిగిన విద్యార్దులకు వనవాసీ సంస్ద వసతిగృహం ఏర్పాటు చేసి విద్య నందించడం ఆనందకరమని అన్నారు. మరో వైపు దాతలు సైతం మీ అవసరాలను గుర్తించి వితరణలను అందిస్తున్నారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మీ భవిష్యత్ కొరకు చేస్తున్నారన్న విషయాన్ని గుర్తెరిగి సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. వనవాసీ విద్యార్దులు క్రమ శిక్షణకు మారు పేరని, ఈ పేరును నిలబెట్టేలా మెలగాలని అన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్ధితికి చేరుకోవడం ద్వారా తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. పట్టుదలతో ఏపని చేసినా విజయం సాదిస్తామని ఈ సూత్రాన్ని గమనంలో ఉంచుకొని చదువుకోవాలని విజ్ఞప్తి చేసారు. దాతలను వనవాసీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ ఉపాద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, నిలయ ప్రముఖ్ గొంది పసన్న కుమారి, ముదిగొండ సతీష్, ప్రతాప్, సతీష్, కిరణ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ సత్యనారాయణకు అభినందన సత్కారం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ప్రాంగణంలో 35 సంవత్సరాల పాటు ఎంసీడబ్ల్యూగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన బుద్ధ సత్యనారాయణ సోమవారం ఆ శాఖ అధికారులు ఘన సత్కారం నిర్వహించారు. జీసీసీ సిబ్బంది, కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొని ఆయన సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భార్య జయలక్ష్మి, పిల్లలు ప్రవీణ్, సమరణి, అభినవ సంధ్య, కిరణ్, హారిక, గ్రిహిత తదితరులు పాల్గొన్నారు. ఆయన నిరంతర సేవలు, క్రమశిక్షణా నిబద్ధత ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న సీనియర్ పర్సనల్ అధికారికి సన్మానం

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**




పదవీ విరమణ పొందుతున్న సీనియర్ పర్సనల్ అధికారికి పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి సంస్థలో సుమారు 35 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో వివిధ గనులు, డిపార్ట్మెంట్స్‌లో పనిచేసి ప్రస్తుతం పర్సనల్ డిపార్ట్మెంట్ వెల్ఫేర్ వింగ్‌లో కమ్యూనికేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ గావిస్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు ని జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో సన్మానించారు. వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్సి, ఐఆర్ పిఎం, ఈఈ సెల్, ఈఆర్‌పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్ విభాగాల డిజిఎం(పర్సనల్) లు, డివై.పిఎంలు, సీనియర్ పిఓలు, ఇతర అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ సోమవారమున పూల మాలలతో, శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... పదవీ విరమణగావిస్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు పర్సనల్ డిపార్ట్మెంట్‌లో సింగరేణి సంస్థలో తను పనిచేసిన విభాగాలలో అంకిత భావముతో పనిచేశారని తెలుపుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు, పి.వేణు గోపాల రావు, వైవిఎల్ వర ప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజ గోపాల్, బి.శివ కేశవ రావు డివై.పిఎం లు వి.అనిల్ కుమార్, కే.ప్రవీణ్ కుమార్, కే.శివ కుమార్, కే.సంతోష్ కుమార్, జి.నాగేశ్వర రావు, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు సీనియర్ పిఓ గౌస్ పాష, ఎం.శ్రీనివాస్, డివై.ఎఫ్ఎం ఈ.రమేష్, అకౌంట్స్ ఆఫీసర్ జే.వి.ఎస్.రామా రావు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- ధరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు.

– పాల్వంచకు చెందిన మేడిద అనిత గత 25 సంవత్సరాల నుండి పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీలో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, నిరుపేదలైన తమకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వ పథకానికి మేము అర్హులం కాలేదని, తమకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పీడీ హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు.

– భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన ఆడాది గోపి తాను బీఎస్సీ డిగ్రీ పూర్తిచేసి ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్నానని, తన కుటుంబం ఏదో ఒక పని చేస్తేనే ఇల్లు గడుస్తున్నదని, కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని కావున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

– దమ్మపేట మండలం చిల్ల గుంపు గ్రామానికి చెందిన సున్నం నాగమణి తాము కొన్ని సంవత్సరాలుగా 7 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, పట్టాదారు పాస్ పుస్తకం కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకం రాలేదని కావున తన దరఖాస్తును పరిశీలించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ కి ఎండార్స్ చేశారు.

– కొత్తగూడెం మున్సిపాలిటీ 9వ వార్డు నందు మసీదు నిర్మించబడి తొమ్మిది సంవత్సరాలు జరిగినదని, మసీదుకు వెళ్ళదారిలో ఐదు కరెంటు స్తంభాలు ఉండగా వాటికి వీధి దీపాలు లేకపోవడం వల్ల ఆ పరిధిలో గల మసీదు గుడి, చర్చికి వచ్చు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు అమర్చి విద్యుత్ సౌకర్యం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

– చర్ల మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన చింతల భాస్కరరావు తాము ముగ్గురం అన్నదమ్ములమని తమకు పాత చర్ల మండలం దోసిన పల్లి గ్రామంలో సర్వే నంబర్ 139 3/1 లో మా నాన్నగారి పేరు మీద ఆరు ఎకరాలు ఉన్నదని దానిని మా పెద్దన్న ఒక్కడే పాస్ పుస్తకం చేయించుకొని సాగు చేసుకుంటున్నాడని మా తమ్ముడుకు, నాకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేదని మొత్తం తనే సాగు చేసుకుంటున్నాడని, ఇకనైనా మా ముగ్గురు అన్నదమ్ములకు ఆ భూమిని సమానంగా పంచి పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు.

– పాల్వంచ మండలం వెంగళరావు కాలనీకి చెందిన అజ్మీర కీర్తన నేను కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎగ్జామ్ రాసానని అందులో నాకు మూడో విడతలో కూడా ప్రవేశం రాలేదని మా తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తారని మా నాన్నగారు ఆర్థికపరంగా నన్ను చదివించే స్తోమత లేదని నాకు గురుకులాల్లో సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్సిఓకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- నిభందనలకు విరుద్ధంగా బుక్స్,యూనిఫాం లు అమ్ముతున్న పాఠశాలలు!!??**

**- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 30 – ప్రభాతవార్త:**



ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ నిభంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే యూనిఫామ్స్ , బుక్స్ అమ్ముతున్నా, ప్రభుత్వ నిభందనలను పూర్తిగా కాలరాస్తు పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల నుండి అక్రమంగా, విచ్చల విడిగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అదికారులు ప్రైవేట్ పాఠశాలల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అంతే కాకుండా నిభంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ మరియు యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ప్రైవేటు పాఠశాలలపై మరియు వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై జేబీపీ పార్టీ తరుపున త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మీ...

**- అధనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు**

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ సోమవారం పదవీ విరమణ పొందారు. తర్వాత విధుల నుండి రిలీవ్ చేయబడ్డారు. ఆయన స్థానంలో కొత్తగూడెం డిప్యూటీ సివిల్ సర్జన్ / డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మికి బాధ్యతలు అప్పగించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి పదవికి పూర్తి అదనపు బాధ్యతను అప్పగించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# "గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

**- త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం క్రైం, జూన్ 30 – ప్రభాతవార్త:**



గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు వారి సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని ఈ సందర్బంగా ఎస్పీ గారు సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా తగిన విచారణ భాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందని తెలియజేశారు.

# పదవీ విరమణ పొందిన డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్

**- సన్మానించి వీడ్కోలు పలికిన వైద్యాధికారులు**

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్. భాస్కర్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ అఫీషియల్ కాంప్లెక్స్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరన్ అధ్యక్షతన జరిగింది. కొత్తగూడెం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమార్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఇతర సీనియర్ అధికారులు సహా అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వైద్య అధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తలు ఈ వేడుకకు హాజరయ్యారు, ఇది డాక్టర్ భాస్కర్ తన కెరీర్‌లో సంపాదించిన విస్తృత గౌరవం, ప్రశంసలను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాట్లాడుతూ... డాక్టర్ భాస్కర్ అంకితభావంతో చేసిన సేవను, ప్రజారోగ్యానికి చేసిన విశేష కృషిని ప్రేమగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవ యొక్క పరిమళం రాబోయే సంవత్సరాల్లో ఈ విభాగంలోని వారికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని వారు పేర్కొన్నారు. కొత్తగూడెం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. జయలక్ష్మి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సుకృత, అనేక మంది ఇతరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఎదుట బెల్టుషాపు నడిపే నిర్వాహకులపై చర్యలు చేపట్టాలి

**- ఎమ్మెల్యే, ఎంపీలకు ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి**



**ములకలపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న కిరాణాషాపు పేరుతో బెల్టుషాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ముందు మద్యంతో పాటు సిగరెట్, పాన్ పరాగ్లు అమ్ముతూ విద్యార్థులకు చెడు అలవాట్లకు బానిసలు చేస్తున్నారని, దీంతో చదువుకోవాల్సిన వయస్సులో దురలవాట్లకు బానిసలై పెడదోవపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కొనసాగితే వారంతా చదువుకు సైతం దూరం కావాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఓ పక్క ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలను నిర్మూలించాలని పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు చేస్తున్నా ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా జరుగుతుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆ వినతిలో కోరారు. దీనికి స్పందించిన వారు తక్షణమే అక్కడ బెల్టుషాపును మూసివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమల్, కల్యాణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని సార్లు అడ్డుకున్నా పోరాటం చేస్తూనే ఉంటాం

**- సీతారామా నీళ్లను భద్రాద్రి జిల్లాకు ఖచ్చితంగా ఇవ్వాల్సిందే**

**- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**



**పాల్వంచ టౌన్, జూన్ 30 - ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు భద్రాద్రి జిల్లాకు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో వందలాదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిపారు. వందలాదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఉదయం నుండి వనమా గృహానికి చేరుకున్నారు. వనమా గృహం నుండి బయలుదేరిన నిరసన ప్రదర్శన పాల్వంచ, దమ్మపేట సెంటర్ నుండి పూసుగూడెంకు బయలుదేరింది. కుంటినాగుల గూడెం దగ్గర వందలాదిమంది పోలీసులు, భారీ భారికేట్లు పెట్టి, వనమా నిరసన ప్రదర్శనను అడ్డగించారు. పోలీసులు అడ్డగించిన వనమా రాఘవ ఆధ్వర్యంలో ప్రతిఘటించి, వారిని దాటుకుని సుమారు 1కి.మీ పాదయాత్ర ద్వారా నిరసన ప్రదర్శన సాగించారు. 1కి.మీ తరువాత మరల అదనంగా పోలీసు బలగాలు వచ్చి వనమా నిరసన ప్రదర్శనను అడ్డగించారు. పోలీసుల అడ్డగింపుకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కేసీఆర్, కేటీఆర్, వనమా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ మెయిన్ రోడ్డు పైనె బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ తోపులాటలో చాలామంది బీఆర్ఎస్ కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. చివరికి వనమా రాఘవను బలవంతంగా వందలాదిమంది పోలీసులు చుట్టుముట్టి అరెస్టు చేశారు. వనమా రాఘవను అరెస్టు చేసి పోలీసులు జీపుపై ఎక్కించగా, వందలాదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనంకు ఎదురుగా నిలబడి, వనమా రాఘవులు విడుదల చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చాలాసేపు పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు తోపులాట జరిగాయి. వనమా రాఘవను, మాజీ మినిస్టర్ వనమాను అరెస్టు చేసి, జీపులో ఎక్కించుకొని తీసుకుపోతుండగా, వందలాదిమంది వాహనాలతో బీఆర్ఎస్ కార్యకర్తలు వెంబడించారు. చివరికి వనమా రాఘవను, మాజీ మినిస్టర్ వనమాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అప్పటికే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, రాకేష్ రెడ్డి, దిండిగల రాజేందర్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ ముందు ధర్నా 1గంటసేపు నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు.. ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు.. ఇచ్చేదాకా విడిచిపెట్టేది లేదు.దశల వారి ఆందోళనలు చేస్తాం... కాంగ్రెస్ కు బుద్ది చెబుతాం...కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.

# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

**- పూత, కాత దశలో ఉన్న పత్తి పంటను పీకి, ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**



**పాల్వంచ టౌన్, జూన్ 30 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో గత వారం రోజుల నుండి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, వాచర్ లు,గార్డులు కలిసి పేదల పోడు భూములలో పత్తి మొక్కలను పీకి ,ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ... ఎంతో కాలం నుండి పోడు కొట్టి, సాగు చేస్తూ జీవనం గడుపుతున్న పేద రైతులపై ఫారెస్ట్ అధికారులు పేదల నోటికాడి బువ్వను గుంజుకునే విధంగా వ్యవహరిస్తూ... పంటలను ధ్వంసం చేసి, దౌర్జన్యానికి, బెదిరింపులకు పాల్పడడం తగదని. బంద్రుగొండ గ్రామంలో ఇట్టి రత్నం రెండెకరాలు, కంటే నాగేంద్రబాబు మూడెకరాలు, నెల్లెల విశ్వనాథం రెండెకరాలు, మోదంపరపు సంపూర్ణ ఎకరం మొత్తం 8 ఎకరాల పంట మొక్కలు పీకి వేసి ,పైగా కేసులు పెడతామని బెదిరించడం.సరైంది కాదని. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలు ఆపాలని. లేనియెడల పోడు సాగుదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, పార్టీ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీసంశెట్టి పద్మ జమండల నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, చెన్నయ్య, ఆదినారాయణ, బొమ్మెన సత్యనారాయణ పోడు సాగుదారులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సంఘం అధ్యక్షులు కాల్వ ప్రకాష్ రావును పరామర్శించిన నాయకులు

**పాల్వంచ టౌన్, జూన్ 30 - ప్రభాతవార్త:**

ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సంఘం పాల్వంచ పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రకాష్ రావు ఇటీవల హైదరాబాదులో గుండెకు శస్త్ర చికిత్స చేయించారు. సోమవారం పాల్వంచ పట్టణ పరిధి నెహ్రూ నగర్ లోని ఆయన నివాసానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కరరావు, దాసరి నాగేశ్వరరావు ఎలక రామస్వామి, వై వెంకటేశ్వర్లు, డిష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.






# మావోయిస్టులు, అనుమానితులను గ్రామాల్లో రానివ్వొద్దు

**- ఆదివాసీ గిరిజన గూడెల్లో పోలీసుల అవగాహన**

**పాల్వంచ క్రైం, జూన్ 30 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు పాల్వంచ మండలం రూరల్ పరిధిలో గల రేగుల గూడెం, మామిడిగూడెం గ్రామాలను సందర్శించి గ్రామ ప్రజలు మావోయిస్టులకు ఎవరు కూడా సహకరించకూడదని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అందరూ ప్రశాంతంగా జీవించాలని మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిసినట్లయితే అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియపరచాలని అందరూ కూడా ప్రశాంతంగా జీవించాలని పాల్వంచ రూరల్ ఎస్సై బి. సురేష్ తెలిపారు.

# నేడు ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**పాల్వంచ, జూన్ 30 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కేంద్రంలో వేడుకలకు బస్టాండ్ ప్రక్కన సింగరేణి చిల్డ్రన్ పార్క్ దగ్గర హాజరుకావాలని బంజారా సోదరి సోదరులకు విజ్ఞప్తి ఈ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ చేతుల మీదుగా వేడుకలు ప్రారంభమైతాయని జిల్లా కార్యదర్శి కుశా నాయక్ పిలుపునిచ్చారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో గ్రామపంచాయతీలు సాధించుకున్నాం పోడు పట్టాలు సాధించాం ఇంకా కొన్ని పోటు పట్టాలు మిగిలి ఉన్నాయి. 10 శాతం రిజర్వేషన్ సాధించాం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతోనే ఇవి సాధ్యమయ్యాయి. ఇంకా మరెన్నో జాతి కోసం జాతి హక్కుల కోసం సాధించాల్సినవి ఇంకా చాలా ఉన్నాయి గిరిజనులు ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్న ఈ వేడుకల్లో గిరిజనులు సోదరీ సోదరీమణులు ఉద్యోగస్తులు మేధావులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి.

# జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం నిర్మాణం చేపట్టాలి

**- జిల్లా సైన్స్ అధికారి పోస్టును భర్తీ చేయాలి**

**పాల్వంచ, జూన్ 30 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖలో 2025 26 సంవత్సరానికి గాను జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం ను నిర్మాణం చేయాలని అదే విధంగా జిల్లా సైన్స్ అధికారి పదవి విరమణ చెందినందున వారి స్థానంలో కొత్తగా నిబంధనల ప్రకారం సీనియారిటీ అనుసరించి జిల్లా సైన్స్ అధికారి పోస్టును భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ తరపున జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారికు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు , జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శులు డి తావూరియా ఎస్ కే పాషా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బంది కలగకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

**- అధికారులను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మధిర జూన్ 30 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కొనసాగించేలా చూడాలని కాంగ్రెస్ నాయకులు అధికారులను కోరారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పట్టణ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా మాట్లాడుతూ, మధిర పట్టణాన్ని సుందరీకరించే చర్యల్లో భాగంగా పర్యావరణాన్ని కాపాడుతూ 128 కోట్ల అంచనా తో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి అంతర్జాతీయ ప్రమాణాలతో కొనసాగుతున్నాయ ని అన్నారు. అధికారులు సిబ్బంది మధ్య నెలకొన్న సమన్వయ లోపంతో పనుల నిర్వహణలో భాగంగా తీసిన కాలువల వలన ఇబ్బందులు కలుగుతున్నాయన్న ప్రజల ఫిర్యాదుల మేరకు అలాగే ఈ పనులపై నెలకొన్న సందిగ్ధతలను నివృత్తి చేసే చర్యలో భాగంగా ఆదివారం అధికారుల తో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రజల నుండి వచ్చిన విన్నపాల మేరకు పైపుల ఏర్పాటు ప్రక్రియల భాగంగా తీసే తవ్వకాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలని నాయకులు కోరారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో అసౌకర్యాలు సాధారణంగా నెలకొంటాయని వీటిని సమస్యలుగా సృష్టించి ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న పనులపై బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని, గత పదేళ్ల కాలంలో మధిర అభివృద్ధిని పట్టించుకోని సదరు నాయకులు ప్రస్తుతం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సూరంశెట్టి విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్లు మొత్తం ఒకేసారి తవ్వకుండా విడతలవారీగా పనులు చేయాలని వారు అధికారులను కోరారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణరెడ్డి దుంప వెంకటేశ్వర రెడ్డి చిలువేరు బుచ్చి రామయ్య కర్నాటి రామారావు, పత్తి పరపు సంగయ్య, మువ్వ వెంకయ్య బాబు, నిడమనూరు వంశీకృష్ణ, మైలవరపు చక్రి, తుమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు






## 5న మధిరలో న్యాయవాద అవగాహన తరగతులు

**మధిర జూన్ 30 ప్రభాతవార్త :**




ఈనెల 5న మధిరలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో న్యాయవాద అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తెలియజేశారు. సోమవారం మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వచ్చిన మార్పులను న్యాయవాదులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. 2024జూలై 1వ తేదీ నుండి అమలవుతున్న నూతన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం 2023 చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి అనంతరం న్యాయమూర్తిగా ఎంపికై విశేష సేవలు అందించిన రిటైర్డ్ జస్టిస్ బి చంద్రకుమార్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ తోపాటు ప్రొఫెషనల్ ఎథిక్స్ అండ్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ అను అంశములపై వివరణాత్మకంగా బోధించనున్నట్లు ఆయన తెలిపారు. జస్టిస్ చంద్రకుమార్ పదవి వివరణ తర్వాత కూడా సమాజంలో మార్పు తీసుకురావటానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. మొదటిసారిగా మధిర ప్రాంతంలో నిర్వహిస్తున్న అత్యంత విలువైన ఈ తరగతులను మధిర పరిసర ప్రాంత న్యాయవాదులు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు , ప్రధాన కార్యదర్శి జె రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కావూరి రమేష్, తేలపోలు వెంకట్రావు, ప్రచార కార్యదర్శి జీవీ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, న్యాయవాదులు డి జగన్మోహన్ రావు , కోట జ్ఞానేష్, సిహెచ్ రామరాజు , జి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు..

## పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికులను దోచుకుంటున్న ప్రభుత్వాలు...

**- అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం**

**- రాజకీయ శిక్షణ తరగతుల సమావేశంలో పొన్నం**

**చింతకాని ప్రభాతవార్త జూన్ 30 :**




పెట్టుబడి దారి వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామికులకు శ్రమకు తగిన ప్రతిఫలం చెల్లించకుండా శ్రామికుల శ్రమను దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో చింతకాని మండల కేంద్రంలో స్థానిక రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ శ్రామికులు రోజుకి 24 గంటలు 9 గంటలకు కష్టపడి పని చేసిన గాని వారి శ్రమను దోచుకుంటున్నారు తప్ప వారికి ఇవ్వవలసిన బానిసలు కానీ వేతనాలు కానీ సరైన సమయంలో అందించకపోవడం వారితో వ్యతిరేకిస్తూ వారిని దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి పాలన ఉన్నంతకాలం అన్యాయం చేస్తూనే ఉంటుందని అలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుందన్నారు మరోపక్క తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా ఖజానాలో డబ్బు లేదని ప్రభుత్వం హాయంలో విచ్చలవిడిగా ఖర్చులు పెట్టి ప్రజలపై 7000 కోట్ల అప్పు చేసిందని కల్లబొలు కబుర్లు చెబుతుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎన్నికలకు ముందు 7 వేల కోట్ల అప్పు ఉన్న సంగతి కాంగ్రెస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు ఏ ప్రభుత్వం వచ్చినా పేద ప్రజలను మోసం చేయడమే తప్ప వారికి చేసేది ఏమీ లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తే అర్థమవుతుంది అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో నిరుపేదలకు ఇల్లు రేషన్ కార్డులు పింఛన్లు గృహలక్ష్మి కింద విద్యుత్తు ఇలాంటివేవీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు కేవలం ఒక్కటంటే ఒక్కటే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం అనే పథకాన్ని చేసి చూపించాలి తప్ప మిగతా పథకాలు ఏమి ప్రజలకు అందలేదన్నారు కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి రాచబంటి రాము, తోటకూరి వెంకట నరసయ్య దేశపోయిన ఉపేందర్ షేక్ మోలానా సత్యం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దైవజనుడికి వైరా చర్చ్ అఫ్ క్రైస్ట్ మిషన్ సహాయం...

**చింతకాని జూన్ 30 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన చింతకాని గ్రామానికి చెందిన క్రీస్తు సంఘ సువార్తికుడు దైవజనుడు బ్రదర్ డేవిడ్ రాజు ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్లో శాస్త్ర చికిత్స చేయించుకొని, అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న దైవ సేవకుణ్ణి వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ గొల్లమందల నోహ, టీం సభ్యులు సోమవారం పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందించి,త్వరగా కోలుకొని, దేవుని సేవలో బలంగా కొనసాగాలని కోరి దేవునికి ప్రార్థన విజ్ఞాపనలు సమర్పించి,సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ గొల్లమందల నోహ మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో ఉన్న వారికి చేతనైన సహాయం అందించి చేయూతనివ్వడం సమాజానికి ఆదర్శవంతంగా నిలవడమే కాక దేవుని నుండి అత్యధిక దీవెనలు ఆశీర్వాదాలు పొందుకోవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో దైవసేవకులు సంగసాని శ్రీనివాసరావు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు,ఐనాల శ్రీనివాసరావు, గొల్లమందల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో పదవికి వన్నె తేవాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 30 - ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, పదవికి వన్నె తేవాలి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ కాలసాని సురేందర్ రెడ్డి సోమవారం పదవీ విరమణ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో వారికి ఏ అవసరం వచ్చినా మేమున్నామంటూ ధైర్యం నిలపాలని అన్నారు. నిబద్ధతతో పని చేసిన ఉద్యోగులకు ప్రజల్లో ప్రజాదరణ లభిస్తుందని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి ని సొసైటీ పాలకవర్గం సభ్యులు, సిబ్బంది సహకారబ్యాంక్ ఉద్యోగులు స్నేహితులు, రైతులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సహకార బ్యాంక్ మేనేజర్ ఏ. స్వప్న, సూపర్ వైజర్ వనమా సురేష్, సొసైటీ డైరెక్టర్ లు బుడగం రాంమోహన్ రావు, కనగాల నారాయణ, చౌగాని పాపా రావు, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, సొసైటీ సి. ఈ. ఒ, జి. లక్ష్మి నారాయణ, లక్ష్మి శోభా రాణి, బ్యాంక్ సిబ్బంది సరస్వతి, రాధ, వెంకటేశ్వర్లు, మిత్రులు మిట్టపల్లి మురళి, మీడతనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: టీఎస్ యుటిఎఫ్

**బోనకల్, ప్రభాతవార్త:**



కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని, ఆప్షన్ హాలిడేస్ వినియోగించుకునే సౌకర్యం కల్పించాలని, సమ్మె కాలపు జీతాన్ని చెల్లించాలని, మే నెల వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు సిఆర్టిలతోపాటు వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదాబాబు,, మండల అధ్యక్షులు గార్లపాటిచిన్న రంగారావు, మండల కార్యదర్శి పి,నరసింహారావు సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహం, ఎం.లవకుశ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాణా ప్రతాప్ భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య

-వరకట్న వేధింపులే కారణమని మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ

-ఉద్రిక్తతగా మారిన పరిస్థితి .. అదుపు చేసిన పోలీసులు

-పకడ్బందీగా విచారణ జరిపి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**ఖమ్మం, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన జీఆర్పి ఖమ్మం ఎస్సై రాణా ప్రతాప్ భార్య రాజేశ్వరి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం దుమారం రేపింది. ఈ సందర్భంగా రాజేశ్వరి తల్లిదండ్రులు నిత్యం రాణా ప్రతాప్ కుటుంబసభ్యులు వరకట్న వేధింపులకు పాల్పడుతుండే వారని,ఎస్సైతో సహా కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి చంపారని ఆరోపించారు. వారి రోధనలు మిన్నంటాయి. ఈ క్రమంలో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాజేశ్వరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, పోలీసు స్టేషన్ వద్ద కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసుల జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని వచ్చారు. కాగా ఎస్సై రాణా ప్రతాప్‌ది మొదటి నుంచి దురుసు ప్రవర్తన అని ఆరోపణలు ఉన్నాయి. వృత్తి పరంగా కూడా వివాదస్పదుడిగా అతనికి పేరుంది.గతంలో ఖమ్మంలో ట్రైని ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో ఓ వ్యక్తిపై గన్ను పెట్టి బెదిరించి, దాడి చేసినట్లు రాణా ప్రతాప్‌పై వచ్చిన వార్తలు అప్పట్లో సంచలనం సృష్టించగా ... నేడు తన భార్య ఆత్మహత్య పట్ల పలువురు మహిళా సంఘాలు, వివిధ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, న్యాయస్థానం న్యాయవిచారణ పకడ్బందీగా నిర్వహించి ఆత్మహత్యకు గల కారకులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మృతురాలి ఫైల్‌ఫోటో

ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి

ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, జూన్ 30, ప్రభాత వార్త :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని



కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దర ఖాస్తుల పరిషా ్కరం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు. సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఒకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప



ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యూ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ద్వారా పీవోకు వినతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబల్లి గ్రామంలో సుమారు 70 మందికి పైగా పోడు భూమి పట్టాలు రాని రైతులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మట్టా శివాజీ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కలిసి సమస్యను వివరించారు. వెంటనే ఎమ్మెల్యే ఐటిడిఏలో జరుగుతున్న గిరిదర్బార్‌కు తీసుకుని వెళ్ళి పీవోతో స్వయంగా మాట్లాడించారు. సానుకూలంగా స్పందించిన పీవో త్వరితన గతిన పరిశీలించి అర్హులందరికి పోడు పట్టాలు వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్య మాట్లాడుతూ .. అర్హులైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మట్టా శేఖర్ బాబు, పాయం వెంకటేష్, తెల్లం వెంకటేష్, ఆర్. సి కళాయి, రైతులు బోడిక. రాణి, ఇరకం బాలమ్మ, మట్టా సత్యవతి,మట్టా రమణ, మిడియం నాగేశ్వరరావు, పాయం ఎర్రయ్యా, పూనెం లక్స్ యయ్య,మడకం. విజయలక్ష్మి, తునికి ఆదిలక్ష్మి, తెల్లం లక్ష్మి, బోడిక తులిసమ్మ,కంగాల రజిత,తుర్రం అదెయ్య, మట్టా పుష్ప,మట్టా. సావిత్రి, మట్టా.లక్ష్మి, మట్టా స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# 33 కెవి లైన్ ప్రారంభం

**సారపాక ,జులై 1, ప్రభాతవార్త:**

సారపాక, బూర్గంపహాడ్ మండల విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ని ఇచ్చే భాగంగా నూతనంగా 33 కెవి లైన్ ని సోమవారం సూపరిండెంట్ ఇంజనీర్ మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లైన్ వల్ల కరెంటు సకాలంలో అందించేందుకు ఉపయోగపడుతుందని విద్యుత్ అంతరాయం లేకుండా సమయాన్ని ఆదా చేయడానికి ఈ లైన్ ఉపయోగపడుతుందని అన్నారు. సుమారుగా కోటిన్నర రూపాయల వ్యయంతో లైన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ కన్స్ట్రక్షన్ నందయ్య ,వెంకటేశ్వర్లు ఏడిఈ కన్స్ట్రక్షన్ యాసిన్ , అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వేణు , కన్స్ట్రక్షన్ ఏఈలు యోహాను, హరిత, సారపాక ఏ ఏఏఈ ఉపేందర్ బూర్గంపహాడ్ ఏఈ సారిక పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం

-ఐటిడిఏ పీవోతో కలిసి న్యూట్రిషన్ పదార్థాలు అమ్మకాలు జరిపే స్టాల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమని, మరింత ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు ప్రభుత్వం తరుపున చేయూత అందించేందుకు కృషి చేస్తానని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం లోని గిరిజన దర్బార్‌కు గిరిజనుల సమస్యలపై ప్రాజెక్టు అధికారితో చర్చించిన అనంతరం ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ద్వారా న్యూట్రిషన్ పదార్థాలు అమ్మకాలు జరిపే స్టాల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ



... ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు, షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, ఇతర రకాల పచ్చళ్ళు ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. వారు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. వారు తయారు చేసే సబ్బులు షాంపూలు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు కలిపి శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని పదార్థాలు సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఔషధ గుణాలు కలిగిన వస్తువులు ఇంటిల్లిపాది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లీయబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు మరియు శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళాగ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, గిరిజన దర్బారుకు వచ్చే గిరిజనులు కొనుగోలు చేసి వారికి చేయూత అందించాలని అన్నారు. అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు ఆయన కొనుగోలు చేసి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే నిరుపేదలైన గిరిజనులకు సరసమైన ధరలకు మీరు తయారు చేసిన వస్తువులు అందించాలని గ్రూప్ మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు విజయలక్ష్మి, సమ్మక్క, సున్నం ఈశ్వరి,సున్నం స్వాతి, బేబీ రాణి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

-ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు
-పాక్తో చర్చలు జరిపిన కేంద్రం మావోయిస్టులతో ఎందుకు జరపదు
-జిల్లా ఆడబిడ్డను జిల్లా వదిలి వెళ్ళేదే లేదు
-ఎంతమంది మంత్రులు ఉన్నా నా స్థానం నాదే
-కులగణనలో రాహుల్ ఆలోచనను కేంద్రం అమలు చేస్తోంది
-మీడియా సమావేశంలో రేణుకా చౌదరి



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి అన్నారు. రేవంత్ రెడ్డి పాలనను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. సోమవారం ఆమె జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను ఈ జిల్లా ఆడబిడ్డనని తాను ఈ జిల్లాను వదిలి పెట్టేది లేదని ఆమె స్పష్టం చేశారు. ఎంతమంది మంత్రులు ఉన్నా జిల్లాలో తన స్థానం తనదేనని ఆమె అన్నారు. జిల్లాలోనే ఉంటూ తన సత్తా ఏంటో మరోసారి చాటి చెబుతానన్నారు .పాకిస్తాన్తో కాల్పుల విరమణకు చర్చలు జరిపిన కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి ఇబ్బంది ఏమిటని ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధిలో తీర్చిదిద్దుతున్నారని ఆమె పేర్కొన్నారు. కులగండన చేయాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆమె అన్నారు. కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుందని దేశవ్యాప్తంగా దాని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. కులగడన చేయడం శుభపరిణామం అన్నారు. ఫోన్ టాపింగ్ కేసు వ్యవహారంలో విఆర్ఎస్ నేతల తీరు గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తండ్రుకున్న చందంగా ఉందన్నారు. వారి తాటాకు చప్పుళ్ళకు ఎవరు భయపడరని ఆమె పేర్కొన్నారు. మీడియా కార్యాలయం పై దాడి చేయడం సరైన చర్య కాదన్నారు. టిఆర్ఎస్ నేతలకు పోలీసు కల్పిస్తున్న ఎస్కార్ట్ ను విరమించుకోవాలని ఆమె సూచించారు. తెలంగాణలో కవితా పర్యటనలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి..? ఆమె వెనుకాల ఉన్నాది ఎవరో తేలాలి అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి చేసిన నాలుగురిని ఇప్పటి వరకు పట్టుకోకపోవడం కేంద్ర వైఫల్యం చెందిందన్నారు. పక్కదేశాలైన నేపాల్, చైనాలతో శత్రుత్వం పొంచి ఉంది.. దీనిని కేంద్రం ఆరికట్టడం లేదు, ఈ అంశాలతో పార్లమె ంట్లో లేవనెత్తాలనుకుంటే పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని ఆమె పేర్కొన్నారు. కేంద్ర వైఫల్యాలను కాంగ్రెస్ ఎండగడుతుందానే ఉద్దేశ్యంతో పార్లమెంట్ సెషన్స్ నిర్వహించడం , లేదని ఆమె ఆరోపించారు. కేంద్రకుట్రతో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోందని తెలంగాణకు అన్యాయం జరుగుతే ఊరుకునేదే లేదన్నారు. రాత్రికేయుల సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్, మానుకొండ రాధా కిషోర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేంద్ర, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్లపల్లి సంతోష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, తదితరులు పాల్గొన్నారు. రేణుక చౌదరి వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇవ్వాల దుర్గాప్రసాద్ ఎమ్మెల్యే రాఘమయి తదితరులు ఆమెను శాలువాతో సత్కరించారు.




## కో.ఆప్షన్ సభ్యులు చందు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

రఘునాథపాలెం జూన్ 30 ప్రభాత వార్త



రఘునాథపాలెం మం డలం సుఖీ నితండా కోఆప్షన్ సభ్యుడు భూక్యా చందు మాతృమూర్తి అమ్లీ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చందు కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరు నాయక్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మాదం శెట్టి హరి ప్రసాద్ మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ధన్యవాదాలు

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-22 మంది ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో కలెక్టర్

ఖమ్మం, జూన్ 30, ప్రభాత వార్త : ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు. 30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## న్యాయవాదులకు అవగాహన తరగతులు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జులై 5వ తేదీన మధిరలో నిర్వహించనున్న న్యాయవాద అవగాహన తరగతులకు హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి . చంద్రకుమార్ హాజరుకానున్నారని సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వచ్చిన మార్పులను న్యాయవాదులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. 2024జూలై 1వ తేదీ నుండి అమలవుతున్న నూతన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం 2023 చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి అనంతరం న్యాయమూర్తిగా ఎంపికై విశేష సేవలు అందించిన రిటైర్డ్ జస్టిస్ బి చంద్రకుమార్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ తోపాటు ప్రొఫెషనల్ ఎథిక్స్ అండ్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ అను అంశములపై వివరణాత్మకంగా బోధించనున్నట్లు ఆయన తెలిపారు. జస్టిస్ చంద్రకుమార్ పదవి వివరణ తర్వాత కూడా సమాజంలో మార్పు తీసుకురావటానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. మొదటిసారిగా మధిర ప్రాంతంలో నిర్వహిస్తున్న అత్యంత విలువైన ఈ తరగతులను మధిర పరిసర ప్రాంత న్యాయవాద సోదర సోదరీమణులు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు , ప్రధాన కార్యదర్శి జె రమేష్, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కావూరి రమేష్, తేలపోలు వెంకట్రావు, ప్రచార కార్యదర్శి జీవీ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, న్యాయవాదులు డి జగన్మోహన్ రావు , కోట జ్ఞానేష్, సిహెచ్ రామరాజు , జి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.



# వరప్రదాత షిర్డి సాయిబాబా మందిరములో గోపూజ , సాయిమాలా దీక్షాధారణ

ఖమ్మం కల్చరల్ జూన్ 30 ప్రభాతవార్త: ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డి సాయిబాబా వారి మందిరములో ఆషాఢ శుద్ధ పంచమి సోమవారం నాడు 15వ గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభమయ్యాయి . మొదటి రోజు మంగళతోరణ ధారణ , శ్రీ సాయినాధుని సుప్రభాతం , కాకడహారతి , శ్రీ షిరిడి సాయినాధునిక పంచసూక్త , యాగ సంకల్పం , ఆలయప్రదిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు . అనంతరం గోపూజ , సాయి మాలా దీక్షాధారణ కార్యక్రమాలు జరిగాయి . సుమారుగా 300 మంది సాయినాధుని భక్తులు మాల ధారణ ధరించారు . శ్రీ రామాయణం బాలకాండ" ఉపన్యాసకులు శ్రీ వెంపల అన్నాజి సాయిరాం (పుట్టపర్తి) జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి చే ప్రవచనములు జరిగాయి . ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ డా.వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ళ వెంకట జగన్మోహన్రావు , పొట్టి ప్రసాదు , కాకరపర్తి సూర్యనారాయణ , నూనె శ్రీను తదితరులు పాల్గొన్నారు .



## కార్పొరేట్ శక్తులకు అడవులు కట్టబెట్టేందుకే 49 జీవో

**- గిరిజన మంత్రులు స్పందించకపోవడం అన్యాయం**

**- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్**

పినపాక ప్రభాతవార్త, జూన్ 30:



అడవుల నుంచి ఆదివాసీలను దూరం చేసేందుకే కొమరంభీం టైగర్ కారిడార్ అని, కార్పొరేట్ శక్తులకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 49 జీవోను తీసుకొచ్చాయని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్ మండిపడ్డారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో జీవో నెంబర్ 49 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలతో నిరసన వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఆదివాసీలు నివసిస్తూ, సాగు చేస్తున్న భూముల నుంచి వారిని వెళ్లగొట్టేందుకే కొమరంభీం టైగర్ కారిడార్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల హక్కులను కాలరాస్తున్నదన్నారు. అటవీ, ఖనిజ సంపదను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 49ను తీసుకు వచ్చి జిల్లాలోని గిరిజనులకు, గిరిజనేతరులకు, రైతులుకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజక వర్గాల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించ డంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. ఇప్పటికై పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లకు కనీసం మరమ్మతులు కరువయ్యాయని, కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. జీవో నంబర్ 49పై ఆదివాసులు ఆందోళన చేస్తుంటే గిరిజన మంత్రులు సంప్రదించకపోవడం అన్యాయమన్నారు. జీవో నంబర్ 49ను ప్రభుత్వం రద్దు చేసేంత వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం జీవో నెంబర్ 49 రద్దు చేయాలని సీపీఎం నాయకులు, గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మడివి రమేష్, ఆదివాసి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఐ రాజ్ కుమార్‌పై బదిలీ వేటు

**పినపాక ప్రభాతవార్త జూన్ 30:**

పోలీస్ శాఖలో ప్రక్షాళనకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చర్యలు చేపట్టినట్లు మండలంలో వినబడుతోంది. గత కొంతకాలంగా పలు వివాదాలలో చిక్కుకుంటున్న పోలీస్ అధికారులకు స్థానచలనం కలిగిస్తూ ప్రజలలో పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలిగించే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనబడుతోంది. ఈ నేపథ్యంలో ఇ బయ్యారం ఎస్ఐ పై గత కొంతకాలంగా ప్రజల నుంచి వస్తున్నా పలు ఆరోపణల నేపథ్యంలో ఉన్నత అధికారులు బదిలీ నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. రెండు రోజుల క్రిందట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీను పై అకారణంగా చేయి చేసుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎస్సై రాజ్ కుమార్ వ్యవహార శైలి పై జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లినట్టు సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఎస్సై రాజ్ కుమార్ పై బదిలీ వేటు వేస్తూ, రాజ్ కుమార్ ను ఐటి కోర్ బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఇ బయ్యారం ఎస్సైగా ఐటీ కోర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పి సురేష్ ను నియమించారు.

## మణుగూరు ఏరియాలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**-ఇప్పటివరకు ఏరియాలో 841 ఎంఎం వర్షపాతం**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు మే మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల86వేల 500 టన్నులకు గాను 10లక్షల 36వేల 101 టన్నులు సాధించి 105 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. గడిచిన మాసంలో మణుగూరు ఏరియా 105 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా మేలో ఏరియా 9లక్షల 93వేల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓవర్ బర్డెన్ డిపార్ట్మెంటల్‌గా 13 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 9లక్షల 2వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 69శాతం నమోదు చేశామన్నారు. వర్షం వలన ఓబీ వెలికితీతలో వెనుక బడ్డామని. ఈ ఏడాది మే, జూన్ నెలలోనే ఏరియాలో 841 ఎంఎం శాతం వర్షపాతం నమోదైందన్నారు. మణుగూరు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, పీకేఓసీ పీవో టి.లక్ష్మీపతిగౌడ్, ఏరియా ఇంజరీర్ ఆర్. శ్రీనివాస్, ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, డీజీఎం (ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఐఈడీ) సీతారాంబాబు, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ జ్యోతిర్మయి, డీవై ఎస్ఈ డీవీఎస్ఎన్ ప్రవీణ్, సీనియర్ పీవో సింగు శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 ః**



మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ హైస్కూల్‌లో 2024-25 విద్యాసంవత్సరంలో పదవతరగతిలో అత్యధికమార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెనీ, మణుగూరు వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అత్యధికమార్కులు సాధించిన కె.మహేష్, షణ్ముఖశ్రీసాయి లకు మెమోంటో, షీల్డ్, కాలేజీ బ్యాగు, బ్రాండెడ్‌షూస్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగశ్రీ, ఎస్సైలు మేడా ప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సన్మానోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎ.భద్రయ్య, బి.లక్ష్మణ్‌రావులు పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారుల ఆధ్వర్యంలో సోమవారం పదవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎ.భద్రయ్య, బి.లక్ష్మణ్‌రావులను శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవీవిరమణ పొందినవారి శేషజీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం ఎం.శ్రీనివాసచారి, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, హెచ్‌వోడీ(క్వాలిటీ) నాగరమేష్, ఫైనాన్స్‌మేనేజర్ రమేష్, ఐటీమేనేజర్ సాయిల సురేష్, డీవైఎస్ఈ డీవీఎస్ఎన్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, రాంబాబు, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రేగాను తప్పకుండా ఓడిస్తాం

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 ః**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ నుంచి పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీచేసే రేగా కాంతారావును తప్పకుండా ఓడించి తీరుతామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. 2022 ఫిబ్రవరిలో అశ్వాపురం మండలంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వచ్చిన తనతోపాటు మరికొందరిపై దాడిచేయించడంతోపాటు కేసులు పెట్టించాడని అన్నారు. పినపాక నియోజకవర్గంలోని దళితవర్గాలను కూడగట్టుకొని రానున్న ఎన్నికల్లో రేగాను ఖచ్చితంగా ఓడించి తీరుతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వెంకటరమణ, వెంకన్న, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని రద్దుచేసే ప్రయత్నం

**- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 ః



కేంద్రంలో బీజేపీ మతం ముసుగులో రాజ్యాంగాన్ని రద్దుచేసే ప్రయత్నం చేస్తుందని సీపీఎం జిల్లా కారదర్శివర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రాజకీయశిక్షణా తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం దేశసంపదను కార్పొరేటర్లకు కట్టబెడుతుందన్నారు. మతతత్వ రాజకీయాలు దేశభవిశ్యత్తుకు ప్రమాదమన్నారు. ప్రజాసమస్యలపై మతోన్మాదంపై రాజీలేని పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, బొల్లం రాజు, పద్మ, గౌరి, నాగేశ్వరరావు, భీమయ్య, రాజు, లక్ష్మణ్‌రావు, శ్రీను, సారిక, కతీజా, రవీందర్, నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త**

జులై 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియూసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరులో జరిగిన ఏఐటియూసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాలుగా అనేక పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ మోడి నిరంశకు విధానానికి వ్యతిరేకంగా నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద సూచిక బోర్డ్‌ను పర్మినెంట్‌గా ఫిట్ చేయించిన ఆళ్ళకుంట

కల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త




పట్టణంలో జాతీయ రహదారిపై స్థానిక అంజి టీ స్టాల్ దగ్గర ప్రదేశంలో ప్రమాద సూచిక బోర్డు లేని కారణంగా కొత్త వాహనదారులు నిత్యం ప్రమాదానికి గురవుతున్న సంఘటనల దృష్ట్యా కల్లూరు పోలీస్‌స్టేషన్ వారి విన్నపం మేరకు కెసిపి 65 ట్రస్ట్ వారు అందించిన సూచిక బోర్డు లను సోమవారం కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు కాంక్రీట్‌తో పర్మినెంట్‌గా నిలబెట్టించారు.

# తండ్రి జ్ఞాపకార్థం విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన కుమారుడు, కుమార్తె

- విద్యా జ్యోతి నిరంతర ప్రక్రివిద్యార్థులకు సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయం : ఎంఈఓ జి.వెంకట్

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు: యరగడ్ల నాగరాజు, సత్యవతి

కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:






విద్యారంగంలో రాణింపు తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈ ఓ జి.వెంకట్ అన్నారు.కామేప ల్లి మండలం తాళ్లగూడెం ప్రభు త్వ ప్రాథమి కోన్నత పాఠశాల లో యరగడ్ల బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగరాజు ,కుమార్తె సత్యవతి పాఠశాల వి ద్యార్థులకు రాత పుస్తకాలు, బ్యాగులు,పెన్నులు,పెన్సి ల్లు ఇతర అవసరమైన సామాగ్రిని వితరణగా సోమవారం అంద జేశారు.యరగడ్ల బాబు విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా ఎంఈవో జి.వెంకట్ మాట్లా డుతూ విద్యార్థుల ప్రయోజ నార్థం సామాగ్రిని వితరణంగా అందజేయడం గొప్ప విషయం అన్నారు.దీంతో పాటు కామేప ల్లి ఉన్నత పాఠశాలలో కూడా ఎస్ ఎస్ సి ఫలితాలలో ప్రథ మ స్థానంలో నిలిచిన వారికి రూ.10వేలు,ద్వితీయ స్థానం లో నిలిచిన విద్యార్థులకు రూ. 6వేలు నగదు ప్రోత్సా హం అం దజేస్తామన్నారు.విద్యాజ్యోతి కార్యక్రమం నిరంతరం కొనసా గుతూనే ఉంటుందని దాతలు నాగరాజు,సత్యావతి తెలిపా రు.తాళ్ళగూడెం పాఠశాల హెచ్ ఎం నరసింహా రావు టై,బెల్టులు,ఉపాధ్యాయురా లు విజయ బ్యాగులను, ఉపాధ్యాయురాలు పుష్ప ప్లే టులను వితరణగా అందజే శారు.ఈ కార్యక్రమంలో కామే పల్లి హైస్కూల్ హెచ్‌ఎం శైల, తాళ్ళగూడెం హెచ్ ఎం ధరావ త్ నరసింహారావు,ఉపాధ్యా యులు పుష్ప,విజయ,సపవట్ కిషన్ నాయక్,గ్రామస్తులు పు చ్చకాయల కోటయ్య,నల్లమో తు వెంకట నరసయ్య,నాగేశ్వ రరావు,రమేష్,కృష్ణ విద్యార్థు లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం కుటుంబాన్ని పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :



కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం ను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం పరా మర్శించారు.ఇటీవల వీరభద్రం మాతృమూర్తి మృతి చెందడం తో పరామర్శించారు.పుచ్చకా యల అచ్చమ్మ అకాల మర ణం పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, యాదవ సంఘం నాయ కులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లులు

- రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మండల కాంగ్రె స్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పాల్గొని ప్ర సంగించారు.అర్హులైన వారందరికీ దశలవారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి రాజేందర్,రామ్ రెడ్డి లక్ష్మీకాం తరెడ్డి,గ్రామ పెద్దలు భూక్య మోహన్,లబ్ధిదారు లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆశల జల్లులు...

- జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వానలు

- అత్యధికంగా సత్తుపల్లిలో 43.6 మిల్లీమీటర్ల వర్షం

- సగటు వర్షపాతం 31.6 మిల్లీమీటర్లు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

వర్షాల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న రైతన్నలకు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న ఒక మోస్తరు వర్షాలు సంతోషాన్ని కలిగిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ఆదివారం కురిసిన వర్షాలు తో 663.4 మిల్లీమీటర్ల గా వర్షపాతం నమోదయింది. జిల్లా సగటు వర్షపాతం 31.6 మిల్లీమీటర్లుగా నమోదయింది. జిల్లా వ్యాప్తంగా రైతులు ఇప్పటికే వేసిన పత్తి పంటలు ఈ జల్లులతో ప్రాణం పోసుకుంటున్నాయి ఇంకా అనేక ప్రాంతాల్లో విత్తనాలు వేయాల్సి న రైతులు విత్తనాలు వేస్తున్నారు. జూన్ నెలలో విస్తారంగా కురుస్తాయి అనుకున్న వర్షాలు వెనకడుగు వేయడంతో రైతులు నిరాశనే స్పృహల్లో ఉన్నారు. కాగా గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న జల్లులు వారిలో ఆశలు కలిగిస్తున్నాయి. జిల్లాలో అత్యధికంగా సత్తుపల్లిలో 43.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. వేంసూరు మండలంలో అత్యల్పంగా 17. 6 మిల్లీమీటర్ల వర్షం నమోదయింది. మండలాల వారీగా వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి 32.0 మిల్లీమీటర్లు, కామేపల్లి 38. 4, రఘునాథపాలెం 41.8, కూసుమంచి పద్దెనిమిది పాయింట్ రెండు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. నేలకొండపల్లి 28.2 మిల్లీమీటర్లు కాగా, ముదిగొండ 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, చింతకాని 23, ఖమ్మం అర్బన్ 33 మిల్లీమీటర్లు కాగా కొనిజర్ల 32 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఏన్కూరు కల్లూరు మండలాల్లో 41 , , 42 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగా తల్లాడ 39 వైరా 38 మిల్లీమీటర్ల వర్షం కురవగా, బోనకాలు 18.2, మధుర 29 మిల్లీమీటర్లు వర్షపాతం కురవగా, ఎర్రిపాలెం 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మొత్తం మీద జిల్లాలోని అన్ని మండలాల్లోనూ వర్షం కురిసింది ఈ వానజల్లులు రైతులకు ఎంతో పోరాటం ఇస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

# అత్యాచారాన్ని ఖండిస్తూ న్యాయవాదులు నిరసన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



జూన్ 30 కోల్‌కతాలో న్యాయవాద విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారాన్ని ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, సీనియర్ న్యాయవాదులు పలివెల నరసింహారావు, శ్రీమన్నారాయణ, అంబేద్కర్,అవులూరి సత్యనారాయణ, పడిసి శ్రీనివాసరావు, సంకా నర్మద, పామరాజు తిరుమలరావు, యు.గౌతమ్, వలవల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవో జీ.సుదర్శన్ పదవీ విరమణ సందర్భంగా సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని చిన్న దేవాలయాల కార్యనిర్వహణాధికారి జీ.సుదర్శనరావు సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో సుదర్శన్‌రావు దంపతులను శ్రీ కుసుమ హరినాథ బాబా దేవస్థానం, శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవస్థానం పాలకమండలి సభ్యులు శాలువాతో సన్మానించారు. సుదర్శనరావు తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుసుమ హరినాథ బాబా ఆలయ పాలకమండలి చైర్మన్ యక్కటి. శ్రీనివాస్ రావు సభ్యులు తంబళ్ల.కృష్ణార్జునరావు, పునుగుపాటి సీత, గుడి పూజారి నరసింహచారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలోని సి.ఎస్.ఐ. ఎయిడెడ్ పాఠశాలలో 23 సంవత్స రాల పాటు సేవలందించిన ప్రధానోపాధ్యాయురాలు వి.ఎస్. శోభకుమారి పదవీ విరమణ మహోత్స వం గ్రామస్థాయిలో అత్యంత ఘనంగా సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వేదికపై శోభకుమారిని పలువురు ప్రశంసించి, పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. ఆమె సేవలు స్ఫూర్తిదాయకమని, రేగుబల్లి గ్రామానికి ఆమె ఒక అణిచేయలేని దార్శనికంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్,ఎంపీపీ స్కూల్, హై స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత (యూత్), మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొమరంభీమ్ విగ్రహా ఏర్పాటు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

దుమ్ముగూడెం ,ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని వీవీ ఆర్ ఫంక్షన్ హాలులో తెల్లం హరికృష్ణ అధ్యక్షతన ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,, ఆగస్టు9న ప్రపంచ ఆదివాసీ దినోత్స వంను పురస్కరించుకుని నిర్వహించే కొమరంభీమ్ విగ్రహా ఏర్పాటు కార్యక్రమాన్ని జయప్రదంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదర రావు, కుంజా శ్రీనివాస్, సోయం కామరాజు, ముర్రం వీరభద్రం, కొర్సా నరేష్, కారం రమేష్, అపకా శ్రీనివాస్, కుర్సం రవి,కారంనవీన్,పొడియం సుబ్బారావు,సోందె వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు స్టేషనరీ వితరణ చేసిన ఉపాధ్యాయుడు

**- సన్మానించిన ఎమ్మెల్యే జారె**

దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:



తాను విధులు నిర్వహిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు అవసరమైన సామగ్రిని స్టేషనరీ ఏర్పాటు చేశారు. మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ కొర్సింహారావు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ నేపధ్యంలో పాఠశాలకు కొంత స్టేషనరీని అందజేశారు. ఈ నేపధ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సదరు ఉపాధ్యాయున్ని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామ్ మోహన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు...

సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ రెడ్డి అనారోగ్యంతో ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య విషయాలు గురించి అడిగి త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఎమ్మెల్యే దంపతులు ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎండి కమల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయునికి పరామర్శ



కల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో గల అంబేద్కర్ నగర్‌కు చెందిన ప్రముఖ సీనియర్ పాత్రికేయ మిత్రులు ఉబ్బన బాబూరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పోట్రు లక్ష్మయ్య ట్రస్ట్ అధినేత, యర్రబోయినపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోట్రు కిరణ్‌కుమార్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కాటేపల్లి రజనీకాంత్, బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి ఏనుగుల అంజి తదితరులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పోట్రు రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ పనులు ఆపాలని వినతి

దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేట ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ గ్రామపెద్దలు కోరారు. ఈ మేరకు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జెసిలకు దమ్మపేట గ్రామ పెద్దలు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా అధికారులు పరిశీలించి దమ్మపేట ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## ఉద్యోగ విరమణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:




మండలంలోని నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఉద్యోగ విరమణ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు, పిఆర్‌టియు రాష్ట్ర సెక్రటరీగా విశిష్ట సేవలు అందించిన పాలా సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ వేడుకల్లో పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న ఉద్యోగిని సన్మానించి నా ఎఐటియుసి బ్రాంచ్ నాయకత్వం

**- పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబిర్ పాషా**

రుద్రంపూర్, జూన్ 30 - ప్రభాతవార్త:



జీకే ఓసీ నందు సుదీర్ఘంగా కాలంగా హెడ్ ఓర్మెన్ గా పని చేసి పదవి విరమణ పొందుతున్న తాళ్లూరి శేషగిరిరావు నీ ఘణంగా సన్మానించి వీడ్కోలు పలికిన ఎఐటియుసి బ్రాంచ్ నాయకులు మరియు సిపిఐ పార్టీ నాయకులు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబిర్ పాషా మాట్లాడుతూ శేషగిరిరావు తన వృత్తి ధర్మాన్ని ఎంతో నిబంధతతో విధులు నిర్వహించేవాడు అని కొనియాడారు తన సర్వీసు లో ఎటువంటి రిమార్క్స్ లేకుండా కంపెనీ నిర్దేశించిన తన పనిని అంతే బాధ్యతగా పూర్తి చేసేవారు అని అన్నారు,అదేవిధంగా హెడ్ ఓర్మెన్ గా తను కంపెనీ నిర్దేశించిన ప్రొడక్షన్ లో తన వంతు బాధ్యతగా నిర్వహించేవాడు అని అన్నారు మరియు ప్రతిమనిషి కి రిటైర్మెంట్ తప్పదు అని అన్నారు అదేవిధంగా యూనియన్ లో వైస్ ప్రెసిడెంట్ గా ఏ కార్యక్రమం చేసిన దానిలో కూడా అంతే చురుకు గా పాల్గొంటూ కార్మికుల సమస్యల పట్ల కూడా అంతే నిబంధతతో పోరాడేవారు అని తెలిపారు అలాగే శేషగిరి రావు కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం తో చర్చిస్తూ వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లే వారు అని అన్నారు, వారి మిగిలిన శేష జీవితం భార్య పిల్లలతో సుఖ సంతోషాలతో ఉండాలి అని వారిని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బెర్రర్స్ సందబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావు,హీరాలాల్, గుమ్మడి వీరయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి వీరాస్వామి, పిట్ కార్యదర్శులు, మధుకృష్ణ, కమల్, ఏంఆర్ కే ప్రసాద్, హుమాయూన్, యూనియన్ నాయకులు మెంగం రవి,తిరుపతి, కోటి, మురళి తాతిదారులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల బిల్లు నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లోకి

**- దళారులు నమ్మి మోసపోవద్దు**

**- ఎంపీడీవో రవీంద్ర రెడ్డి**



దమ్మపేట రూరల్ జూన్ 30 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు నేరుగా లబ్ధిదారులను ఎకౌంట్లో కే నాని దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీడీవో బి. రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. మండలంలో మొత్తం ఇందిరమ్మ ఇళ్లు 565 ఎంపిక అయ్యాయని గృహ నిర్మాణ శాఖ, పిడి,డి ఈ ఈ, మండల పరిషత్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామాల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు. ఇప్పటివరకు సుమారు 400 పైన ముగ్గు పోయేగా కొన్ని నిర్మాణాలు పునాదులు పూర్తి చేశారని, నిర్మాణాలను హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి పరిశీలిస్తారన్నారు. వాటిని తను పర్యవేక్షిస్తానన్నారు.

**దశల వారీగా బిల్లు చెల్లింపు...**

ఇళ్ల నిర్మాణాలు నిర్దేశించిన కొలత ప్రకారం ఉందా ? లేదా ? అని గృహ నిర్మాణ శాఖ ఏఈ పరిశీలిస్తారని, వాటిని డీఈఈ తనిఖీ చేసి సరిగా ఉంటే బిల్లులు చెల్లిస్తారన్నారు. నిర్మాణంలో పునాదులు పూర్తయిన వాటిని పంచాయతీ కార్యదర్శి పరిశీలించి ఫోటో తీసి ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో లబ్ధిదారుల బ్యాంక్ ఖాతా వివరాలతో సహా నమోదు చేస్తారన్నారు. పునాది దశలో రూ : లక్ష, పునాదిపై గోడ నిర్మాణం తర్వాత రూ : లక్ష , స్లాబ్ వేసిన తర్వాత రూ :రెండు లక్షలు, మిగతా పనులు పూర్తి చేసిన తర్వాత రూ: లక్ష , మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారులకు బిల్లు చెల్లిస్తారన్నారు. దళారులు ఎవరైనా బిల్లు ఇప్పిస్తానని వస్తే వారి చేతిలో మోసపోవద్దని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలిపారు.

## కొబ్బరి హస్తకళ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం

అశ్వారావుపేటరూరల్, జూన్ 30 ప్రభాతవార్త:




స్థానిక వ్యవసాయ కళాశాలలో కొబ్బరి హస్తకళ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొబ్బరి అభివృద్ధి బోర్డు విజయవాడ కేంద్రం సంయుక్తంగా జ్యూలై 5 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా బీహార్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ శ్రీనికుంజ కొబ్బరి కాయలు, కొబ్బరి చిప్పల నుండి హస్త కళలు తయారు చేసే నైపుణ్యాలను ఎంపికచేసిన 15 మంది ఔత్సాహిక యువత, నిరుద్యోగ మహిళలకు నేర్పించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ మాట్లాడుతూ కొబ్బరి వృధా పదార్థాల నుండి వివిధ హస్తకళలు తయారు చేసే నైపుణ్యాన్ని నేర్చుకొని వాటిని భవిష్యత్తులో స్వయం ఉపాధిగా చేసుకుంటే నిరుద్యోగ యువత, మహిళలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె శిరీష, కె నాగాంజలి, ఎం రామ్‌ప్రసాద్, టి శ్రావణ్ కుమార్, సూపరింటెండెంట్ రవీంద్ర, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు సకాలంలో రుణాలను చెల్లించాలి

**- వైరా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్**



వైరా, జూన్30, ప్రభాతవార్త:

వైరా మండలంలో రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని వైరా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె.కళ్యాణ్ సూచించారు. సోమవారం మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన క్రాఫ్ లోన్ రుణాలను రైతులకు ఇస్తున్నట్లు పేర్కొనాననరు. గతంలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పిస్తుందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజనా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు క్రాఫ్ లోన్ రుణాలను నిబంధనల ప్రకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# సంతోషానందాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

కొణిజర్ల జూన్ 30 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కొణిజర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు గత 20 సంవత్సరాల తర్వాత 20032004వ బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం సంతోషానందాలలో కొనిజర్ల మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగింది. సుమారు 70 మంది పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు స్థానిక కొనిజర్ల శ్రీరామ కళ్యాణ మండపం వేదికగా అందరూ కలిసి అపూర్వ ఆనందంతో గత స్మృతులను ఒకరినొకరు పంచుకొని వారికి విద్యా బుద్దులు నేర్పిన అప్పటి గురువులను ఆహ్వానించి సన్మానించి సంతోషించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులాందరూ ప్రస్తుతం ఏ ఏ రంగాల్లో పనిచేసి స్థిరపడ్డారోననే విషయాన్ని అందరూ సభకు పరిచయం చేసుకొని వారి యొక్క పూర్వ ఉపాధ్యాయులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారిలో పలువురు ప్రస్తుతం డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీస్, రైల్వే, ఆర్టీసీ డిపార్ట్మెంట్లతో పాటు ఫోక్ సింగర్ గా అనేక రంగాల్లో స్థిరపడినట్లు తెలిపి తమ సంతోషాన్ని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. అనంతర కార్యక్రమంలో అప్పటి గురువులు అప్పటి



హెడ్మాస్టర్ హనుమంతు ప్రభు, హుస్సేన్, ఆళ్ల రవికుమార్, ఝాన్సీ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బుచ్చయ్య లక్ష్మీబాయి, విజయ్ కుమారి, కొనతం ఉమా శంకర్, డివి నగేష్ నాయక్, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించినారు. ఇదే రోజు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా రిటైర్ అవుతున్న ఆళ్ల రవికుమార్ ను ప్రత్యేకంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అప్పటి పూర్వ విద్యార్థులు గుత్తా నరసింహారావు, డాక్టర్ నాగ నాయక్, కల్వకట్ల జాన్, దాసరి రాంబాబు, సురేష్, పొట్ట బత్తిని ఉపేందర్, ఉదయశ్రీ, ప్రతిమ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**- ఇందిరమ్మ ఇళ్లు కోసం దశలవారీగా ఆందోళన చేపడతాం**

**- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**



వైరా జూన్ 30 ప్రభాతవార్త:

సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీలో గల గండగలపాడు గ్రామస్తులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామస్తులు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గ్రీవేన్స లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అందరికీ ఇల్లు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్నామని పేదలందరికీ ఐదు లక్షలకే ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన ఇన్నాళ్లకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు చందంగా ఆషాడ మాసం, వర్షాకాలంలో అరా కొరాగా గ్రామానికి 4,5 ఇళ్లు చొప్పున మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా వ్యవహరించి పక్షపాతంతో తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు ప్రకారమే స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారని దీనివలన అసలైన అర్హులకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీలు ప్రతిపాదనతో సంబంధం లేకుండా వార్డు, గ్రామ సభల్లో పబ్లిక్ గా ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ నాయకులు మచ్చా మణి, పట్టణ నాయకులు గుమ్మా నరసింహారావు, కామినేని రవి, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, దుద్దుకూరి వీరమ్మ, గొడ్ల లక్ష్మయ్య, కంచం జయమ్మ, దొంతెబొయిన శ్రీదేవి, దొంతెబొయిన నాగమణి, అడవి వెంకటరమణ, మెరుగు మరియమ్మ, ధనమ్మ, కిన్నెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల హక్కుల సాధనకై నిత్యం పోరాడిన మెహబూబీ




కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త:

అంగన్వాడీల హక్కులకై అనునిత్యం పోరాడిన పోరాట యోధురాలు ఎస్కె మహబూబి అని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు కొనియాడారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సింగరేణి మండల నాయకురాలు ఎస్కె మహబూబి సంస్కరణ సభ సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షతన కారేపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐసిడిఎస్ వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించినప్పుడు, అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని పోరాడిన వ్యక్తి అన్నారు. శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తుంటే సంఘం ఇచ్చిన పిలుపులను క్రమశిక్షణతో అమలు చేయడంలోనూ సంఘాన్ని చీల్చి అంగన్వాడీల పోరాటాన్ని దెబ్బ కొట్టాలని కుట్రలు చేసినప్పుడుఅంగన్వాడీలను ఐక్యపరచడంలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. కడవరకు ప్రజల కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరికీ తలలో నాలుకల వ్యవహరించిన ఎస్.కె మహబూబి జీవితం ధన్యమని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులుగా అమలు చూస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జులై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి రమ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగమణి, దుగ్గి పాపారాణి, కొండబోయిన నాగేశ్వరరావు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ అధ్యక్షులు వజ్జ రామారావు, సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు శీ తి నభి, కామేపల్లి మండల సిఐటియు నాయకుడు బాధావత్ శీను, రిటైర్డ్ సిడిపిఓ విజయలక్ష్మి, ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కె ఉమావతి, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు గండమల్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కురసం. సత్యనారాయణ, బుక్య లక్ష్మణ్, మెహబూబి భర్త ఎండి ఇస్మాయిల్, కుమారుడు దిశాదు పాషా, కుమార్తె అనిసా, రాణి, పద్మ, జ్ఞానమ్మ, స్వరూప, భారతి, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కరోనా సమయంలో భాస్కర్ కృషి అమోఘం

**- ఉద్యోగులతో మమేకమై పనిచేశారు..**

**- అభినందన సభలో పలువురు వక్తలు**

తల్లాడ, జూన్ 30, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్యశాఖలో 36 సంవత్సరాలు పనిచేసి, ప్రజల మన్ననలు పొందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. భాస్కర్ కృషి అమోఘం అని పలువురు కొనియాడారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 7 సంవత్సరాల క్రితం సిహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించగా కరోనా విలయతాండవం చేస్తుండగా ప్రజలు వ్యాక్సిన్ కోసం ఎగబడుతుండగా భాస్కర్ మండలానికి కేటాయించిన వ్యాక్సిన్‌లతో పాటు అప్పటి డిఎం అండ్‌హెచ్ఓతో ఉన్న సంబంధాలతో అదనంగా వ్యాక్సిన్‌ను తల్లాడకు తీసుకువచ్చి పంపిణీ చేయించడంలో ఆయన కృషి అమోఘం అని, ఉద్యోగ సమస్యలతో పాటు సంఘ పరంగా కూడా ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సిబ్బంది ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తనకు ఇంత కాలం సహకరించిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతి ఉద్యోగి కూడా ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ సీతారాం, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు, తహశీల్దార్ వి. సురేష్ కుమార్, వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ విజయ్ చందర్, డాక్టర్ భీష్మ, సురేష్, డాక్టర్ నీలిమ, డాక్టర్ నవ్యకాంత్, సూపర్‌వైజర్ పుల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డు ప్రక్రియ వేగవంతం

**- తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ వెల్లడి**



తల్లాడ, జూన్ 30, ప్రభాతవార్త

కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను త్వరితగతిన చేపడుతున్నట్లు తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత పదేళ్ళ నుండి కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ లేకపోవడంతో ఇటీవల ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో గతంలో వివాహం చేసుకున్నవారు, దరఖాస్తు చేసుకున్న వారు, ఇటీవల వివాహం చేసుకుని పిల్లలున్నవారు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. మీ సేవా కేంద్రాల నుంచి 1400 దరఖాస్తులు రాగా వాటిలో 906 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన 404 రేషన్ కార్డులో 300 కార్డులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు భూ భారతి సదస్సులు జరగటం వలన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొంత జాప్యం జరిగిందని, ఇటీవల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు**

**- పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం**



*పెనుబల్లి, జూన్ 30, ప్రభాతవార్త:*
జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు కార్మికులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చలమల సూర్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ రూ 9000 ఇవ్వాలని, కార్మిక వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, పెరుగుతున్నఅధిక ధరలను నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపివేయాలని, విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తదితర 18 రకాల డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుంది అని ఈ సమ్మె జయప్రదానికి వ్యవసాయ కార్మికులు శక్తివంతం లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమ్మె గ్రామీణ సమ్మెగా పిలుపునిస్తున్నట్లు, అన్ని గ్రామాల్లో సమ్మె విజయవంతం కావాలని ఆయన అన్నారు. ప్రతి కార్మికుడు, కార్మికురాలు ఈ సమ్మె జయప్రదంలో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో ఫారెస్ట్ అధికారుల వేధింపులు, దాడులు ఆపాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటూ ఉంటే పోడు దున్నుకోకుండా అడ్డుకుంటున్నారని వారన్నారు. పోడు సాగు దారులు అండగా ఎప్పుడు వ్యవసాయ కార్మిక సంఘం ఉంటుంది అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని, ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజినేని మంగమ్మ, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ రమణయ్య, గొల్లమందల సరసమ్మ, చిలక రామచంద్రు, పోతిని బుచ్చాలు, గుడిమెట్ల బాబు, చిల్లి ముంత సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జెవిఆర్ఓసిలో "బాయి బాట"...

**- హాజరైన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



*సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త:*
కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకొని ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, ప్రాజెక్టు మేనేజర్ బి రాజేశ్వరరావు లని కలిసి సమస్యల గురించి చర్చించినారు. తక్కువగా ఉన్న వివిధ డెసిగ్నేషన్ల మ్యాన్ పవర్ గురించి ప్రహ్లాద్ తో చర్చించినారు. డంపర్ స్పేర్ పార్ట్స్ తెప్పించి డంపర్స్ రిపేర్ చేయించాలని అలానే కొత్త డంపర్స్ వచ్చేలా చూడాలని కోరినారు.అదేవిధంగా వర్షాకాలం దృష్ట్యా ఉద్యోగస్తులకు రైన్ కోట్లు ఇవ్వాలని వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రహ్లాద్, రాజేశ్వర్ రావులతో చర్చించినారు. ఉద్యోగస్తులు అందరికీ 75 ప్లేడే ఇవ్వాలని కోరినారు . స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీలోఇంకామెరుగుపరచవలసిన మౌలిక సదుపాయాల గురించి వివిధ సమస్యల గురించి చర్చించినారు .కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేయాలనికోరినారు.వర్షాకాలంలో ఉత్పత్తి ఏ విధంగా తీస్తున్నారు అనే దాని గురించి కూడా చర్చించినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , సి ఓ ఎస్ సీతారామరాజు , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , పొట్టి కిరణ్ , కలవల శ్రీనివాస్ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ , ఇక్బాల్ ఇతర ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే దంపతులు



*సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త :*
ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దురిశెట్టి అనుదీప్ ను రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ కు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి మరియు ప్రొసీడింగ్స్ పై కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తో ఎమ్మెల్యే దంపతులు చర్చించారు. వారి వెంట సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఉన్నారు.

# రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులకు సన్మానం...

**- సన్మానం చేసిన ఐఎన్టియుసి నాయకులు**




*సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త:*
సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్, ఈపీ,ఫీట్టర్ లక్ష్మణరావు లను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాలు మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఐ ఎన్ టి యు సి యూనియన్ తరపున రిటైర్డ్ అయిన పై ఇద్దరు ఉద్యోగస్తులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ లు సురేష కోటేశ్వరరావు, ఐ వి రెడ్డి, పొట్టి కిరణ, కలవల శ్రీనివాస, సత్యనారాయణ, రమేష, కృష్ణ, గోపి, బాలకృష్ణ, కిషన్ రావు,శ్రీను,హుస్సేన్, అక్బర్ సిహెచ్పి ఇన్చార్జ్ చంద్రమోళి, పలువురు ఐఎన్టీయూసీ కార్యకర్తలు హాజరయ్యారు.

# కోతులు... బాబోయ్... కోతులు...

**- రాజీవ్ నగర్‌లో బీభత్సం సృష్టిస్తున్న కోతులు...**



*సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త :*
సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో కోతులు ఇళ్లల్లోకి ప్రవేశించి బీభత్సం సృష్టిస్తున్నాయని కాలనీవాసులు భయం గుప్పెట్లో కాలం వెల్ల దీస్తున్నారు. ఈ కాలనీలో ఎటువైపు నుంచి వచ్చాయో ఈ కోతులు గుంపులు గుంపులుగా గత మూడు రోజుల నుంచి ఇళ్లల్లోకి ప్రవేశించి గదిలో ఏ ఉంటే అయ్యి పట్టుకుపోయి ఎదురు తిరిగితే మీదకు వచ్చేటట్లు బై కంపితులను చేస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న షాపుల్లో సైతం ఏలాడదీసిన తినుబండారాలను సైతం తీసుకెళ్లి బయట చిందర వందరగా పడేస్తున్నాయని సకాలంలో మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి కోతులు బారి నుండి మాకు విముక్తి కల్పించాలని రాజీవ్ కాలనీవాసులు వేడుకుంటున్నారు.




# దివ్యాంగుడికి ట్రై సైకిల్ వితరణ

*పెనుబల్లి, జూన్ 30, ప్రభాతవార్త:*



పుట్టుకతోనే రెండు కాళ్లు పనిచేయని దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణగా అందజేశారు. పెనుబల్లి మండలం వియం బంజర్ లో నివశించే పంకు రమేష్ 17 సంవత్సరాలు వయస్సు వున్న దివ్యాంగుడు పుట్టుకతోనే కాళ్లు, చెవులు పనిచేయ్యవు. తండ్రి మృతిచెందగా తన తల్లి కూలీపనులు చేస్తూ కొడుకును పోషిస్తుంది. 5 ఏండ్ల క్రితం దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణగా అందచేయగా ఆ సైకిల్ పై బిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. పాత ట్రైసైకిల్ పూర్తిగా పాడైపోవడంతో దానిపై తిరగటానికి ఇబ్బందిపడుతున్నాడు. అది గమనించిన బెజవాడ చంటి జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ కి తెలపగా మండాలపాడు కి చెందిన ట్రస్టీ జోనెబోయిన అన్నపూర్ణ 10 వేల రూపాయలు విలువైన ట్రైసైకిల్ ను సోమవారం దివ్యాంగుడికి అందజేశారు.

# సిపిఐ పట్టణ కార్యదర్శిగా రామకృష్ణ ఏకగ్రీవం



*సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త :*
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తుపల్లి పట్టణ మహాసభ సోమవారం తో దిగ్విజయంగా ముగిసింది. మహాసభలో నూతన కమిటీ పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరు రామకృష్ణ ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఆయనతోపాటు 9 మంది కార్యవర్గ సభ్యులు 17 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ దిగువ తెలిపిన నూతన కమిటీని దండు పత్రికలకు విడుదల చేశారు. పట్టణ కార్యదర్శిగా నిమ్మటూరు రామకృష్ణ సహాయ కార్యదర్శిగా గడ్డం నరసింహారావు మరొక సహాయ కార్యదర్శిగా పాలకుర్తి వీరయ్య తో పాటు కోలేటి వెంకటేశ్వర్లు ఖమ్మంపాడు సత్యనారాయణ బి అజయ్ ఎస్ కే రహమతుల్లా బి సుధాకర్ రాజశేఖర్ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవం జరిగిందని మహాసభలో ఈ కింది తీర్మానాలు ఆమోదించడం జరిగింది. సత్తుపల్లి పట్నంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లుఇవ్వాలని సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్లనష్టపోయిన వాళ్లకు పది లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సింగరేణి కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని సత్తుపల్లి వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి అంటురోగాల నుండి ప్రజలను కాపాడాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి వైద్య సిబ్బందిని పోస్టులు భర్తీ చేయాలని దండు తెలిపారు. పట్టణంలో కోతులు బారి నుండి ప్రజలను కాపాడటానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పై తీర్మానాలను ఆమోదించడం జరిగిందని దండు ఆదినారాయణ తెలిపారు. ఈ సమావేశంలో సత్తుపల్లి టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ మండల కార్యదర్శి టి యోబు సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..

## - పొంచి ఉన్న ప్రమాదం..!

## - నెలరోజులుగా ఫిర్యాదు చేస్తున్నా స్పందించని అధికారులు..

**తిరుమలాయపాలెం, జూన్ 30(ప్రభాతవార్త) :**



గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు రైతుల ప్రాణాలను హరించే స్థితిలో ఉన్నాయి. ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బచ్చోడు గ్రామానికి చెందిన రైతు గొర్రెపాటి సాలయ్య,వెంకన్న పొలంలో దుక్కి దున్నే సమయంలో చేతితో అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోతున్నారు. స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడం, పాత స్తంభాలు శిథిలావస్థకు చేరడం వల్ల ఎప్పుడెప్పుడు కూలిపోతాయో అన్న భయం రైతుల్లో నెలకొంది.కొంత భూమిని దున్నకుండానే వ్యవసాయం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. గాలులు వీస్తున్న సమయంలో తీగలు ఒకదానికొకటి తగలడంతో షార్ట్ సర్క్యూట్లు జరుగుతున్నాయని, కొన్నిసార్లు తీగలు తెగి నేలపై పడుతున్నాయని రైతులు తెలిపారు. గతంలో ఇదే పొలంలో విద్యుత్ తీగల వల్ల మూగజీవాలు మృతిచెందాయని గుర్తుచేశారు.

## - నెలరోజులుగా ఫిర్యాదు చేస్తున్నా స్పందన లేదు.!

రైతు సాలయ్య మాట్లాడుతూ, గత నెల రోజులుగా ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని, కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. పాత స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని, తీగల ఎత్తును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు, మూగజీవాలు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.

# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

## - సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్

**నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**



జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. కేంద్రం బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని ఆయన పిలుపు నిచ్చారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నేలకొండపల్లి నందు మిల్లుల యాజమాన్యానికి సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు అందచేసారు. అనంతరం జరిగిన సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పగిడి కత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను ముందుకు తెచ్చిందని, దీని ద్వారా యావత్ కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశాన్ని పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడమే కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన విమర్శించారు. కార్మికులు ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చే విధంగా ఈ చట్టాలు ఉన్నాయని, ఈ చట్టాల ద్వారా ట్రేడ్ యూనియన్లు కు, ఉద్యోగ, కార్మికుల సంఘటన శక్తిని బలహీనపరిచే లాగా ఈ కోడ్ లు ఉన్నాయని, తక్షణమే ఈ చట్టాల రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు, ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చల్లగుండ్ల నాగయ్య, పొగాకి శ్రీను, చెరుకు శ్రీను, తిరపయ్య వెంకన్న, రాంబాబు, కనకయ్య సైదులు, రవి, వెంకటేశ్వర్లు, నాగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని ప్రజలు అందరికి ఉపయోగపడే పర్మనెంట్ ప్రాజెక్టులు చేపట్టాలి

## - వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ వెల్లడి

**నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**



వాసవి క్ల బ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నేలకొండపల్లి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు గడచిన ఆరు నెలలలో సుమారు 50 లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు చేసినందుకు క్లబ్ గవర్నర్, అధ్యక్షులను ఆయన అభినందించారు. వాసవి క్లబ్ మెంబర్ అయి ఉండి ఎవరైనా చనిపోతే రూ.25వేలు దహన సంస్కారాలకు ఇస్తామని ఆయన చెప్పారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుంచి ఈ సంవత్సరం రెండు లక్షల నోట్ పుస్తకాలు అందజేశామని ఆయన చెప్పారు. జూలై 20 రాజమండ్రిలో జరిగే మిడ్ ఖాన్ ప్రోగ్రాం కి హాజరయ్యే క్లబ్ అధ్యక్షులకు సుమారు 1200 క్లబ్బులకు ఐదువేల రూపాయల చొప్పున సరస్వతీ పథకం కింద చదువుకునే పేద విద్యార్థుల పేరు మీద చెక్కులు అందజేస్తామని ఆయన అన్నారు. వివిధ వాసవి క్లబ్ వారు చేసిన సేవ కార్యక్రమాలను సమావేశాల్లో వివరించి చెప్పారు. అలాగే, 15 మంది పేద విద్యార్థులకు 15 మంది అంగవైకల్యం చెందినవారికి నిత్యవసరాలకు సంబంధించిన సరుకులు, 15 మంది పేద విద్యార్థులకు రూ.16,500 లు ఆర్థిక సాయం ఆయా క్లబ్స్ వారు గుడ్ విల్ విజిట్ సందర్భంగా ఇంటర్నేషనల్ ఆఫీసర్ కడవెండి శోభారాణి శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా అందజేశారు. వాసవి కుటుంబ సంరక్ష పథకం కింద కనుమర్ల పూడి రంగారావు రూ. లక్ష , కొత్త జనార్దన్ రావు రూ.4లక్షలు వారి కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చేతుల మీదగా జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ ఆఫీసర్ రేగూరి హనుమంతరావు చేతుల మీదగా అందజేశారు. వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం జిల్లా గవర్నర్, అంతర్జాతీ యఅధ్యక్షులు వారు చిరుసత్కారం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారదాదేవి, వనిత భక్త రామదాసు నేలకొండపల్లి అధ్యక్షులురాలు కొత్త నవ్య, 20 23 నేలకొండపల్లి అధ్యక్షులు బోనగిరి రామశేషయ్య, 20 20 నేలకొండపల్లి అధ్యక్షులు కొత్త క్రాంతి కిరణ్, రీజియన్ ఛైర్మన్ కొత్త రమేష్, తెల్లాకుల అశోక్, జోన్ చైర్మన్ దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, డిస్ట్రిక్ ఆఫీసర్స్ రేగురి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, షరాబు పవన్, కొత్త కరుణ, తెల్లాకుల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారం పిఏసిఎస్ సీఈవో సత్యనారాయణమూర్తి గుండెపోటుతో మృతి

**నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:**



చెన్నారం గ్రామం గ్రామంలోని పిఏసిఎస్ సీఈవో గా పనిచేస్తున్న సత్యనారాయణమూర్తి (64) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం నుండి భద్రాచలం కు బస్సులో ప్రయాణిస్తున్న సత్యనారాయణమూర్తికి హఠాత్తుగా గుండెపోటు కు గురై మృతి చెందినట్లు చెన్నారం గ్రామస్తులు తెలిపారు.




# పదవి విరమణ సర్వసాధారణం

## - సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ

**తిరుమలాయపాలెం, జూన్ 30(ప్రభాతవార్త):**



పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక సాధారణ భాగమని, ఇది ఒక ఉద్యోగి అధికారికంగా తన ఉద్యోగం నుండి లేదా పని జీవితం నుండి విరమించుకునే ప్రక్రియ అని తెలిపారు సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ. తిరుమలాయపాలెం మండల కేంద్రములోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి ఏలూరి ఆనందరావు సోమవారం పదవి విరమణ పొందాగా, ఆయన స్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉండేటి దాసయ్యకు బాధ్యత అప్పగించి నియమించారు. సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ అధ్యక్షతన సొసైటీ ఆవరణలో ఆనందరావుకు సోమవారం పదవీ విరమణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక సాధారణ భాగమని, ఇది ఒక ఉద్యోగి అధికారికంగా తన ఉద్యోగం నుండి లేదా పని జీవితం నుండి విరమించుకునే సాధారణ ప్రక్రియ అని, సాధారణంగా, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఒక నిర్దిష్ట వయస్సు లేదా సర్వీస్ వ్యవధి తర్వాత ఉద్యోగులు పదవీ విరమణ చేస్తారని, ఇది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక సాధారణ భాగమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, డైరెక్టర్లు కమ్మ కొమటి నాగేశ్వరావు,



ఎడ్లపల్లి నవీన్, చల్ల వెంకటేశ్వర్లు, చావా విజయలక్ష్మి, వెంకట్రావు, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, తిరుమలాయపాలెం సొసైటీ కార్యదర్శి ఉండేటి దాసయ్య,బీరోలు సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**కూసుమంచి, జూన్ 30 (ప్రభాతవార్త) :**

చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలు వలన పదవ తరగతి, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. జూలై 11వ తేదీ వరకు అడ్మిషన్ పొందవచ్చన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకునేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్ కో ఆర్డినేటర్ టీ. శోభన్ బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ఆయిల్‌ఫాంలో మరో భారీ అక్రమం ?

**రాష్ట్ర విభజన దశలో అదనపు సీడ్‌లింగ్స్ ఎక్కడివి**
**2018 దాకా తెలంగాణాలో దిగుమతులే లేవుకదా**
**మరి ఆ 6వేల ఎకరాల విస్తరణ ఎలా జరిగింది**
**మ్యాజిక్ చేసి మొక్కల్ని సృష్టించారా**
**ఓ విశ్రాంత ఉద్యోగి కంగారుకి ఇదే కారణమా**
**సమగ్ర విచారణ జరిగితే జైలుకేనా**
**ఓఎస్‌డి కి ఎంఎల్‌ఏ 'ఆది" ఫోన్**
**ఆఫ్‌టైప్ సర్వే ముమ్మరం చేయాలని ఆదేశం**



**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో ఓ భారీ అక్రమం చాలా ఆలస్యంగా బయటపడింది. ఉమ్మడి ఎపి ని రెండుగా విభజించిన క్రమంలో 30.04.2013 నుంచి 04.04.2019 తేదీల మధ్యన మన భూభాగంలో దాదాపు 6వేల ఎకరాల విస్తీర్ణంలో నాటబడిన ఆయిల్‌పాం తోటలకు విత్తనాలు ఎలా వచ్చాయనేది ఇప్పుడు అర్ధంకావడం లేదు. ఈ విస్తీర్ణం మొత్తం 1287మందికి సంబంధించింది. ఇందులోనే మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, గద్వాల్, ప్రాంతాల్లోని పైలెట్ ప్రాజెక్టులూ ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతీ 200 గింజలకుగానూ కేవలం 143 పామాయిల్ మొక్కలు మాత్రమే రైతుతోటల్లో నాటడానికి అక్కరకు వస్తాయి. ఇదీ సీడ్‌లింగ్ బతికి బట్టకట్టేందుకు అమలుకాబడుతున్న సాంకేతిక నిష్పత్తి. ఈ ప్రస్తావనని ఇక్కడ ఎందుకు తెస్తున్నామో ఈ క్రింది సమాచారాన్ని గమనిస్తే అవగతమవుతుంది.

**మొక్కలే లేకుండా 6వేల ఎకరాల విస్తరణ ఎలా**

ఈ సమగ్ర అధికారిక డాటాని పరిశీలిద్దాం. ఉమ్మడి ఎపి రాష్ట్రంగా ఉన్నప్పుడు 30.04.2013 తేదీనాడు 6 లక్షల పామాయిల్ విత్తనాలను కోస్టారికా నుంచి దిగుమతి చేసుకునేందుకు గానూ "ఎగ్జిమ్ కమిటీ" అప్రూవల్ ఇచ్చింది. తెలంగాణా ఎపిలో భాగంగా ఉండగా ఇదే చివరి దిగుమతి. ఐతే ఈ కన్‌సైన్‌మెంట్ ఇదే ఏడాది అంటే 2013 ఆగష్టు చివరికల్లా ఉమ్మడి రాష్ట్ర ఆయిల్‌పాం విస్తరణకోసం ఇక్కడికి చేరుకుంది. ఆరోజుల్లో పెదవేగి, అశ్వారావుపేట డివిజినల్ కార్యాలయం, ఇక్కడిదే బి బ్లాక్, ఈ మూడు నర్సరీలు మాత్రమే ఉండేవి. ఐతే ఆగష్టు 2013 చివరినాటికి 6లక్షల సరుకు దిగుమతి అవ్వగా 2014 జూన్2 న తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. ఈ హడావిడి ముమ్మరంగా సాగుతున్న పరిస్థితుల్లో చాలా ఆశ్చర్యకర విషయాలు వెలుగుచూశాయి. అవేమంటే..2013 ఆగష్టులో 6లక్షల విత్తనాలు కోస్టారికా నుంచి దిగుమతి చేసుకున్నారని చెప్పుకున్నాం కదా.,వీటిలో రాష్ట్రాలు విడిపోయినప్పుడు అంటే 2014 లో ఉమ్మడి రాష్ట్రంగా తెప్పించుకున్న 6లక్షల నుంచి సగం వాటాగా 3లక్షల సీడ్‌లింగ్స్ మనకు పంచబడ్డాయి. ఈ ప్రక్రియ ఒక్కరోజులో పూర్తికాలేదు. అనేక సమావేశాలు, సంప్రదింపుల అనంతరం మాత్రమే ఈ పంపకం ఓ కొలిక్కివచ్చిన సంగతి మనందరికీ తెలియంది కాదు. సరే.,మన షేర్‌కి రాబడిన 3లక్షల కోస్టారికా సీడ్ ఏవిధంగా వినియోగంలోకి వచ్చిందో చూద్దాం. ఈ వాటా మొక్కల ఖర్చులకు సంబంధించి 02.06.2014 (తెలంగాణా ఏర్పడ్డరోజు) నుంచి 01.01.2015 వరకూ అంటే ఓ ఏడాదిపాటు వివరాలు అందుబాటులో లేవు. దీన్నలా ఉంచితే 01.01.2015 నుంచి 31.12.2018 తేదీల మధ్యన మాత్రం రాష్ట్ర విభజన ద్వారా మన వాటాకు పంచబడిన 3లక్షల సీడ్‌లింగ్స్ ఖర్చు చూపించారు. వీటిని తెలంగాణా వ్యాప్తంగా మొత్తం 1287మంది రైతులకు 6 వేల ఎకరాల్లో నాటేందుకు పంపిణీ చేసినట్లు రికార్డు చేశారు. అసలు ఇదెలా సాధ్యమో అర్ధంకావడంలేదు. ఎందుకంటే 6వేల ఎకరాల్లో నాటడానికి 3లక్షల 42వేల మొక్కలు కావాలి. వీటిని పెంచాలంటే గరిష్ఠంగా 4లక్షలకు పైగానే విత్తనాలు తేవాలి. మరి మనకు వచ్చిందే 3లక్షలు. ఇందులో ఎన్ని బతుకుతాయి, ఎన్ని పోతాయి, ఎన్ని మిగులుతాయి అనేదికూడా చూడాలి. అదీకాక 2013 ఆగష్టులో సీడ్‌లింగ్స్ వస్తే వీటి వయసు 2015 నాటికి దాదాపు ఏణ్ణార్ధమే కాబట్టి సరిపోతున్నా.,మరి 2016 కి మూడేళ్లు, 2017 కి నాలుగేళ్ళు, 2018 కి ఐదేళ్ళు.,ఈవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో తెచ్చిన 6లక్షల కన్‌సైన్‌మెంట్ వయసు పెరిగిపోతూ ఉంటుంది కదా. అంటే అలా ఏజ్‌బార్ అయినవాటిని కూడా రైతుతోటల్లో నాటేశారా. అంతేకాదు మనకి పంచబడిన 3లక్షల సీడ్‌లింగ్స్ ని రైతుకిచ్చేందుకు నర్సరీలో పెంచే దశలో ఆ మూడుకి మూడు లక్షలూ బతకవు. ఇందులో అనేక రకాల షార్టేజ్ పోతుంది. సరే అద్భుతం జరిగి మూడుకి మూడు లక్షలూ బతికాయనుకుందాం కాసేపు. లక్ష ఆరోగ్యకర సీడ్‌లింగ్స్‌ని 1300 ఎకరాల్లో మాత్రమే నాటుకునేందుకు సావకాశం ఉంటుంది. అంటే అద్భుతాలు జరిగి బతికాయనుకుంటున్న ఆ 3లక్షల తో 4900 ఎకరాల్లో మాత్రమే పామాయిల్ విస్తరణ సాధ్యపడుతుంది తప్పా.,తత్తిమా 1100 ఎకరాలకు సంబంధించి వీళ్లు విత్తనాలు ఎక్కడినుంచి తెచ్చారో అంతా గందరగోళంగా ఉన్నది. తెలంగాణా ఏర్పడ్డాక 19.06.2018 తేదీన మాత్రమే కొత్త రాష్ట్రంలో ఆయిల్‌పాం సీడ్‌లింగ్స్ దిగుమతి (4లక్షల ఎఎస్‌డి కోస్టారికా రకం) కి ఆర్డర్ చేయడం జరిగింది. అంటే ఉమ్మడి రాష్ట్రంలో 30.04.2013 తేదీన ఎగ్జిమ్‌కమిటీ తీర్మానం చేసి తెప్పించుకున్న ఆ 6లక్షల మొక్కలే తప్ప, మళ్ళీ 19.06.2018 న కెసిఆర్ సర్కార్ ఇండెంట్ పెట్టేదాకా తెలంగాణాకి అసలు పామాయిల్ మొక్కలే లేవనే విషయాన్ని గమనించాలి. మరి ఇన్ని ఎకరాల్లో తోటలు ఎలా వేశారనేది మిలియన్‌డాలర్ల ప్రశ్న. ఏదైనా మ్యాజిక్ చేసి పుట్టించారేమో తెలియదు. ఐతే ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఒకవేళ రాష్ట్రవిభజన సమయంలో ఏదేని అవాంతరాలతో మొక్కల షార్టేజ్ వచ్చిఉంటే..ఆ విషయాన్ని నాటి సంబంధిత ఫెడరేషన్ అధికార్లు యదావిధిగా పైవాళ్ళకు నివేదించి "మేమేం చేయగలం" అని తప్పుకునేవాళ్ళేకదా. లేని మొక్కల్ని సమీకరించి గాలికిపోయే కంపని ఒంటికి ఎందుకు తగిలించుకుంటారనే వాదనా లేకపోలేదు. మరి ఈ 6వేల ఎకరాల విస్తీర్ణం ఎలా సాధ్యమైందో అదీ మిస్టరీనే.

**ఆనాడే ఓ కుంభకోణం బయటపడింది**

రాష్ట్రం ఏర్పడిన తొలిరోజుల్లో అంటే 2016 లోనే ఆనాడు ప్రభాతవార్త ఓ భారీ కుంభకోణాన్ని బయటపెట్టింది. ఇక్కడి బి బ్లాక్ నర్సరీలో స్థానిక చెట్లనుంచి రాలిన పామాయిల్ గింజల్ని చిన్నపాటి నల్లపాల్తీన్ బ్యాగుల్లో నాటేసి పెద్దఎత్తున దొంగ నర్సరీని పెంచుతుంటే.,వార్త పత్రిక ఈ అవినీతిని వెలుగులోకి తెచ్చింది. దీంతో ప్రభుత్వం తీవ్రంగా స్పందించి సంబంధిత ఓ అధికారిమీద చర్యలు కూడా తీసుకున్న విషయం చాలామందికి తెలుసు. ఇప్పుడు ఏమనిపిస్తున్నదంటే.,బహుశా అలాంటి దొంగదారుల్లో ఏమైనా పనికిరాని విత్తనాలను (ఫేక్ సీడ్) సృష్టించి పనికిమాలిన విస్తరణ జరిపి చేతులు దులుపుకున్నారా అని. రాష్ట్ర విభజన సందర్భంగా ఎపి ఆయిల్‌ఫెడ్ బైఫెరికేషన్ వంటి పనుల్లో అంతా బిజీగా ఉన్న సమయంలో ఈ అక్రమాలన్నీ జరిగి ఉండచ్చనే అనుమానాలు బలంగా పెరుగుతున్నాయి.

**ఆ విశ్రాంత ఉద్యోగి కంగారుపడుతున్నారా**

ఈ విషయాలన్నీ ఇప్పుడు పెనువివాదాన్ని రేపబోతున్నాయి. ఆ మొక్కలన్నీ నిజంగా ఫేక్ అయిఉంటే రైతు తీవ్రంగా నష్టపోతారు కదా. అందుకని పెద్దస్థాయిలో ఈ ఎపిసోడ్‌పై ఫిర్యాదుకు అంతా రంగం సిద్ధమవుతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. లోతుగా విచారణ జరిగి అక్రమాలని దృవపడితే మాత్రం అనూహ్యపరిణామాలు అనివార్యమనే చర్చ సాగుతున్నది. ఎందుకంటే ఆయిల్‌పాం గ్రోయర్స్ అసోసియేషన్ అశ్వారావుపేట జోన్ వారికి గడచిన రెండేళ్ళుగా నపుంసక మొక్కల కల్లోలంమీద అందిన మొత్తం 70 ఫిర్యాదుల్లో ఏకంగా 40 మంది బాధితులకు 01.01.2015 నుంచి 31.12.2018 తేదీల మధ్యన ఇవే సీడ్‌లింగ్స్ అందాయని ఆ సంఘ ప్రముఖులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, చెలికాని సూరిబాబు, వెంకట్ తదితరులు ప్రభాతవార్తకు తెలిపారు. మొక్కలు జారీ చేయబడిన సీరియల్ నెంబర్: 4742 నుంచి 6029 వరకూ మొత్తం 1287 మంది రైతులు ఈ బ్యాచ్‌లోకి వచ్చినట్లు వారు ఆధారాలు అందించారు. ఓపక్క ఐఐఓపిఆర్ శాస్త్రవేత్తల తనిఖీలు ప్రకంపనలు రేపుతుండగా, పులిమీద పుట్రలా ఈ పాత విషయం కొత్తగా తెరకెక్కడం విశేషం. ఇదిలా ఉంటే అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారె ఆదినారాయణ టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఓఎస్‌డికి ఫోన్ చేసి హాఫ్‌టైప్ ప్లాంట్ల సర్వేవిషయంలో నిబద్ధతతో పనిచేయాలని, ఈసమస్య ఉన్న అన్ని తోటల్లో డాటా తీయాలని ఆదేశించడం కొసమెరుపు.

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులు..

**- ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 30 – ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ఒక ఎస్సై,ఒక ఏఎస్సై మరియు ఒక హెడ్ కానిస్టేబుల్ ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 41 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మొహమ్మద్ షఫీ, 36 సంవత్సరాలు తమ సేవలను అందించి భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్సై సత్యనారాయణ, అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఈ రోజు పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటేశ్వర్లును సోమవారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీ గారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఏవో మంజ్యా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







## గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

**- త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం క్రైం, జూన్ 30 – ప్రభాతవార్త:**



గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు వారి సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా తగిన విచారణ భాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందని తెలియజేశారు.